# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 140 | సోమవారం 19-05-2025 | పేజీలు : 12 | వెల - 3




# పాత బకాయిలు లేనట్లేనా..?

- ఐదేళ్లుగా పాత వడ్డీ కోసం స్వశక్తి మహిళల ఎదురుచూపులు
- గత ప్రభుత్వ హయాంలో రూ.68.66 కోట్ల బకాయిలు
- కాంగ్రెస్ సర్కార్ కొత్త వడ్డీకే పరిమితం
- ఇప్పటికి రెండు విడతలుగా రూ.8.37కోట్లు విడుదల

బ్యాంకు లింకేజీ రుణాల వడ్డీ రాయితీ బకాయిలు రాకపోవడంతో స్వశక్తి పొదుపు సంఘాల మహిళలకు నిరాశే మిగులుతోంది. గత ప్రభుత్వ హయాం నుంచి బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించిన వడ్డీ రాయితీ కోసం మహిళా సంఘాల సభ్యులు ఎదురుచూస్తున్నారు. తాజా కాంగ్రెస్ సర్కార్ స్వశక్తి సంఘాల సభ్యుల ఆర్థికాభివ ృద్ధిపై ద ృష్టి సారించి మహిళా శక్తి పథకం ద్వారా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇదే క్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళా సంఘాలకు రెండు విడతలుగా రూ. 8.37 కోట్లు విడుదల చేసింది. పాత బకాయిలు కూడా ఏదో సందరరేలో ప్రభుత్వం విడుదల చేస్తుందని స్వశక్తి మహిళలు భావించారు. అయితే ప్రభుత్వం ఆ ఊసే ఎత్తకపోవడంతో పాత బకాయిలు లేనట్టేనా..? అనే సందిగ్ధం ఏర్పడింది. గత ప్రభుత్వ హయాంలో వడ్డీ విడుదల కోసం ఐదేళ్లుగా ఎదురుచూస్తూనే ఉన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

2లో

## డిప్యూటీ మేయర్ జనసేనదే?

కూటమి నేతల మధ్య కుదిరిన అంగీకారం!

అభ్యర్థి ఎవరు అనేదానిపై ఉత్కంఠ

ఉషశ్రీ, దల్లి గోవిందరెడ్డి మధ్య పోటీ

వైసీపీ నుంచి వచ్చిన వారికి అవకాశం కల్పిస్తే

టీడీపీ నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం

2లో





# టీడీపీలో 'మహా' సందడి

- కనిగిరిలో మినీమహానాడు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర
- నేటి నుంచి 22 వరకూ నియోజకవర్గస్థాయి మినీ మహానాడులు
- ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల నేతృత్వంలో సభలు, ర్యాలీలు
- 23న ఒంగోలులో పార్లమెంట్‌స్థాయి కార్యక్రమం
- ఈలోపు పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటు
- 27నుంచి 29 వరకు కడపలో మహానాడు
- భారీగా తరలివెళ్లనున్న తెలుగు తమ్ముళ్లు

జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈనెల 22లో పు మినీ, 23నుంచి 25లోపు పార్లమెంట్‌స్థాయి మహానాడులు పూర్తిచేయాలని టీడీపీ అధి షా'నం ఆదేశించింది. ఆలోపు డివిజన్, పట్టణ, మండల పార్టీ కమిటీలు పూర్తి చేయాల్సి ఉంటుంది. వరుసగా మూడు సార్లు లేదా ఆరేళ్లపాటు పార్టీ మండల, పట్టణ అధ్యక్షులుగా పనిచేసిన వారిని మార్చి ఆస్థానంలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని పార్టీ సూచించింది. ఇప్పటి వరకు ఆ బాధ్యతల్లో పనిచేసి నేటికీ క్రియాశీలకంగా ఉన్న వారికి ఆపైస్థాయి కమిటీల్లో స్థానం కల్పించాలని స్పష్టం చేసింది. టీడీపీ అధికారంలో ఉన్న నేపథ్యంలో ఆయాస్థాయిలో పార్టీ బాధ్యతల కోసం అనేక మంది పోటీ పడుతున్నారు.

2లో



# లిక్కర్ స్కామ్‌లో అసలు విలన్ ఎవరు

2లో



# ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే పుట్టాలని కోరుకుంటా: సీఎం చంద్రబాబు

- కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవం
- హాజరైన సీఎం చంద్రబాబు
- కంఠంనేని రవిశంకర్ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శమని వెల్లడి
- 400 ఛానల్లతో తిరుగులేని శక్తిగా తెలుగు వన్ ఎదిగిందని కితాబు

ఎకానమీ స ృష్టికి చిరునామాగా తెలుగుజాతి ఉంటుందని, నాలెడ్జ్ ఎకానమీ, ఆంట్రప్రెన్యూర్‌లో తెలుగుప్రజలు ముందుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఎన్ని జన్మలైనా తాను తెలుగుజాతిలోనే పుట్టి సేవ చేయాలని కోరుకుంటున్నాని అన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం నాడు కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు.

**రవిశంకర్ పట్టుదల ఆదర్శం**

"తెలుగువన్ డిజిటల్ మీడియా ప్రయాణం 2000 సంవత్సరంలో ప్రారంభమై నేడు 400 ఛానల్స్‌తో ప్రతి దేశంలో ఉంది. రవిశంకర్ మంచి క ృషి, పట్టుదలతో ఉన్నారు. నేను విజన్ రూపొందిస్తే దానికి సమానంగా ఆయన కూడా ఛానల్ అభివ ృద్ధిలో విజన్

2లో



# నాసిరకం విత్తు.. నమ్మితే చిత్తు..!


- ఉమ్మడి జిల్లాలో జోరుగా బీటీ-2 నాసిరకం పత్తి విత్తనాలు విక్రయం
- తెలంగాణ రాష్ట్రం భూత్‌పూర్ నుంచి సరఫరా
- తక్కువ ధర పేరిట మోసపోతున్న అన్నదాతలు
- యంత్రాంగం అప్రమత్తమైతేనే కష్టజీవులకు మేలు
- రైతుల్లో అవగాహన కల్పించడంలో వ్యవసాయాధికారులు విఫలం

2లో

**కర్నూలు, మే 18 పల్లె వెలుగు** రాష్ట్రంలో పత్తి ఉత్పత్తిలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలు మూడో స్థానంలో ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో కర్నూలు జిల్లా సాధారణ సాగు విస్తీర?ం 4.19 లక్షల హెక్టార్లు. నంద్యాల జిల్లా సాధారణ సాగు విస్తీర?ం 2.36 లక్షల హెక్టార్లు ఉమ్మడి జిల్లా సాధారణ సాగు విస్తీర?ం 6.55 లక్షల హెక్టార్లలో పత్తి, వరి ధాన్యం, మిరప, కంది, మినుము.. వంటి పంటలు సాగు చేస్తున్నారు. అగ్రస్థానం బీటీ-2 పత్తి సాగు చేస్తున్నట్లు అంచనా. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 3.25 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేస్తారని అంచనా. ఒక్క కర్నూలు జిల్లాలోనే 2.25 లక్షల హెక్టార్లలో సాగు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ఎకరాలకు 3 విత్తన ప్యాకెట్లు (హెక్టారుకు 7-8 ప్యాకెట్లు) పత్తి విత్తనాలు భూమిలో వేస్తారు. కొందరు రైతులైతే ఎకరాకు 4-5 ప్యాక్యెట్లు నాటుతున్నారు. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాకు 25-30

## చంద్రబాబుకు గిఫ్ట్ ఇచ్చిన పూనమ్ కౌర్

హైదరాబాదులో తెలుగు వన్ డిజిటల్‌మీడియా వజ్రోత్సవం హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు చంద్రబాబుకు కానుక అందించి మురిసిపోయిన పూనమ్ కౌర్



## వేర్వేరు ఘటనల్లో ఏడుగురు పిల్లల మృతిపై సీఎం చంద్రబాబు విచారం

కుప్పం మండలంలో నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారుల మృతి విజయనగరం జిల్లాలో కారులో ఊపిరాడక నలుగురు మృతి గురిచేశాయన్న చంద్రబాబు



# నాసిరకం విత్తు.. నమ్మితే చిత్తు..!

లక్షలు పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం అవుతాయని అంచనా. కర్నూలు జిల్లాలో 17-20 లక్షలు అవసరమైతే.. అందుబాటులో ఉన్నది కేవలం 15 లక్షలు ప్యాకెట్లే.

**భూత్‌పుర్ టు కర్నూలు** తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లా భూత్‌పుర్ అనుమతి లేని, నాసికరం బీటీ-2 పత్తి విత్తనాలకు అడ్డాగా మారింది. భూత్‌పుర్ నుంచి కర్నూలు మండలం పంచలింగాల చెక్‌పోస్టు మీదుగా కర్నూలు, పాణ్యం, కోడుమూరు, డోన్ నియోజకవర్గాలకు, నందవరం మండలం నాగులదిన్నె చెక్‌పోస్టు దాటించి ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాలకు, మంత్రాలయం మండలం మాధవరం చెక్‌పోస్టు దాటి మంత్రాలయం, ఆదోని, ఆలూరు నియోజకవర్గాలు, అలంపూర్ మండలం రాలంపాడు దగ్గర తుంగభద్ర నదిపై వంతెన దాటి నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం, నంద్యాల, బనగానపల్లె నియోజకవర్గాలకు నాసికరం పత్తి విత్తనాలు చేరవేస్తున్నట్లు సమాచారం. కోసిగి మండలానికి చెందిన ఓ బడా విత్తన వ్యాపారి (సెటిలర్) ఒకరు కరా?టక రాష్ట్రం రాయచూరును అడ్డాగా మార్చుకొని అక్రమంగా విత్తన వ్యాపారం సాగిస్తున్నట్లు సమాచారం. అక్కడి నుంచి జిల్లాకు ప్రభుత్వ అనుమతుల పేరిట నాసికరం విత్తనాలు చేరవేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే భూత్‌పుర్, రాయచూరు నుంచి లక్షల బీటీ-2 పత్తి విత్తనాలు ఉమ్మడి జిల్లాలోని ఆయాగా గ్రామాల్లో రహస్య ప్రాంతాలకు చేర్చినట్లు సమాచారం. వ్యవసాయ, విజిలెన్స్ నిఘా యంత్రాంగం అప్రమత్తమై సరిహద్దులు దాటి రహస్యంగా జిల్లాకు చేరుతున్న నకిలీ, నాసికరం పత్తి విత్తనాలకు కళ్లెం వేయాలని పలువురు కోరుతున్నారు. ఆదోని పట్టణం ఆస్పత్రి రోడ్డులో జైన్ టెంపుల్ విధిలో పెద్దఎత్తున నాసిరకం పత్తి విత్తనాలు విక్రయిస్తున్నా.. సంబంధిత అధికారులు కళ్లకు గంతలు కట్టుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**పెరిగిన ధర.. రైతుపై భారం** బీటీ-2 పత్తి విత్తనాల కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గతేడాది 475 గ్రాములు (450 గ్రాములు బీటీ రకం, 25 గ్రాములు నాన్ బీటీ రకం) విత్తన ప్యాకెట్ కనీస మద్దతు ధర రూ.863 ఉండేది. ఈ ఏడాది రూ.901లకు పెంచారు. ఒక్కో ప్యాకెట్‌పైన రూ.38 పెరిగింది. ఉమ్మడి జిల్లాలో సరాసరి 25-30 లక్షల విత్తన ప్యాకెట్లు అవసరమని అంచనా. ఈ లెక్కన రూ.9.50 కోట్ల నుంచి రూ.11.50 కోట్లు పత్తి సాగు రైతులపై అదనపు భారం తప్పడం లేదు. అయితే.. 2023 ఖరీఫ్‌లో ఎకరాకు 6-8 క్వింటాళ్ల దిగుబడి వస్తే.. 2024 ఖరీఫ్‌లో 8-12 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అదే క్రమంలో విత్తనోత్పత్తి దిగుబడి కూడా పెరగడం వల్ల వివిధ కాటన్ సీడ్ కంపెనీలు డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయడంతో ఎమ్మార్పీ కంటే తక్కువ ధరకు గ్రేడ్-1 కంపెనీలు పత్తి విత్తన ప్యాకెట్ ఒకటి రూ.750 - 850లకు, గ్రేడ్-2 కంపెనీల విత్తన ప్యాకెట్ రూ.650 - 750లకే విక్రయిస్తున్నామని ఆదోనికి చెందిన ప్రముఖ విత్తన వ్యాపారి ఒకరు పేర్కొన్నారు. గతేడాది డిమాండ్ ఉన్న ప్రముఖ కంపెనీల పత్తి విత్తనం నల్లబజారులో ఒక్కో ప్యాకెట్ రూ.1,200 నుంచి 1,400లకు విక్రయించిన మాట నిజమేనని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని, రైతులు అనాథరైజ్డ్ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దని ఆ వ్యాపారి సూచిస్తున్నారు. పత్తి విత్తనోత్పత్తి రైతులు పండించిన పత్తి విత్తనాలను వివిధ విత్తన కంపెనీలు ముందస్తు ఒప్పందం మేరకు 450 గ్రాముల ప్యాకెట్ రూ.400-450లకు తీసుకుంటున్నారని ఓ రైతు తెలిపారు. ఎకరాకు 550-600 ప్యాకెట్లు (2.50 - 2.70 క్వింటాళ్లు) దిగుబడి వస్తుందని అంచనా. గ్రో-అవుట్ టెస్ట్ (జీవోటీ), జెనెటికల్లి మోడిఫైడ్ ఆర్గనిజమ్స్ (జీఎంవో) టెస్టులు రైతులే చేయించాలి. ఆ టెస్టుల్లో ఉత్తమ ఫలితాలు వస్తేనే తీసుకుంటాయి. ఆ విత్తనాలను కంపెనీ లేబుల్‌పై మార్కెట్‌లో ఒక్కో ప్యాకెట్ కనీస మద్దతు ధర రూ.901లకు విక్రయిస్తున్నారు. విత్తన కంపెనీలు ధర గిట్టుబాటుకాక, విత్తనోత్పత్తి రైతులు ఒప్పందం ప్రకారం ఎకరాకు 400-450 ప్యాకెట్లు కంపెనీలకు ఇచ్చి, మిగిలిన విత్తనాలు మధ్య దళారులు ద్వారా అనధికారిక అమ్మకాలు సాగిస్తున్నారు. కొందరు దళారులైతే జీవోటీ, జీఎంవో పరీక్షల్లో సరైన ఫలితాలు రాని విత్తనాలను సేకరించి, వాటిని నాణ్యమైన విత్తనాలలో కలిపి వివిధ లేబుల్స్ పేరిట ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బూత్‌పూర్ అడ్డాగా ఈ బాగోతం సాగుతున్నట్లు సమాచారం. తక్కువ ధరకు వస్తాయని నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి మోసపోతున్నారు. నాసిరకం, అనుమతి లేని విత్తనాలు వల్ల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఎకరాకు 3-4 క్వింటాళ్లు దిగుబడి కోల్పోవాల్సి వస్తుందని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ విషయాలపై రైతుల్లో అవగాహన కల్పించడంలో వ్యవసాయ అధికారులు వైఫల్యం చెందారనే ఆరోపణలు లేకపోలేదు.

**జాగ్రత్తలు పాటించాలి** వ్యవసాయ శాఖ లైసెన్స్ పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి విత్తన ప్యాకెట్లపై పేరు, గడువు తేదీ వివరాలు తప్పకుండా గమనించాలి సీలు వేసిన బస్తాలు, ధ ృవీకరణ పత్రాలు ఉన్న విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి రసీదు తప్పకుండా తీసుకోవాలి. ఆ రసీదుపై విత్తనం రకం, గడువు తేదీ, డీలర్ సంతకం, రైతు సంతకం ఉండేలా చూసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేయడానికి ముందు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవడం ఉత్తమం.

## చంద్రబాబుకు గిఫ్ట్ ఇచ్చిన పూనమ్ కౌర్

హైదరాబాదులో జరిగిన తెలుగు వన్ డిజిటల్ మీడియా సంస్థ వజ్రోత్సవ వేడుకల్లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ నటి పూనమ్ కౌర్ సీఎం చంద్రబాబుకు ఓ విశిష్ట కానుక అందించారు. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. అమరావతి స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఓ పటచిత్ర ఆర్ట్ వర్క్ ను ఆయనకు బహూకరించినట్టు ఆమె తెలిపారు. ఈ మేరకు ఫొటోను కూడా పంచుకున్నారు. సోషల్ మీడియాలో ఆమె పోస్టుకు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

## వేర్వేరు ఘటనల్లో ఏడుగురు పిల్లల మృతిపై సీఎం చంద్రబాబు విచారం

విజయనగరం, చిత్తూరు జిల్లాల్లో జరిగిన వేరు వేరు ఘటనల్లో ఏడుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేరోజు రెండు ప్రాంతాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో ఏకంగా ఏడుగురు పసిబిడ్డలు దూరమవ్వడం తనను తీవ్రంగా కలిచివేసిందని సీఎం అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం మండలం దేవరాజపురం గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలు అడుకుంటూ నీటి కుంటలో పడి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ముఖ్యమంత్రి స్పందించారు. ఒకే కుటుంబానికి చెందిన పిల్లలు గౌతమి, శాలిని, అశ్విన్ నీటి కుంటలో దిగి ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బిడ్డల మ ృతితో తీవ్ర శోకంలో ఉన్న వారి తల్లిదండ్రులకు చంద్రబాబు సానుభూతి తెలిపారు.

**విజయనగరం జిల్లాలో నలుగురు మ ృతి** విజయనగరం జిల్లా ద్వారపూడి గ్రామంలో కారు డోర్లు లాక్ పడిన సంఘటనలో నలుగురు చిన్నారులు చనిపోవడంపై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆడుకునేందుకు వెళ్లిన పిల్లలు... ఆగి ఉన్న ఒక కారు ఎక్కగా... డోర్ లాక్ పడి బయటకు రాలేక అందులోనే చనిపోయిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. కారులో చిక్కుకుని ఊపిరి అందక ఉదయ్, జాశ్రిత, చారులత, మణీశ్వరి ప్రాణాలు కోల్పోవడంపై చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. రెండు ఘటనల్లో 10 ఏళ్లు కూడా నిండని బిడ్డలు చనిపోవడం తనను తీవ్ర వేదనకు గురిచేసిందని అన్నారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు.

## పాత బకాయిలు లేనట్లేనా..?

పూర్తిగా వడ్డీ రాయితీ చెల్లిస్తుందని భావించినా తమ హయాంలోని బకాయిలు మాత్రమే విడుదల చేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు.

**ఫ బకాయిలు కోసం నిరీక్షణ** ప్రభుత్వం నుంచి రావాల్సిన వడ్డీ రాయితీ కోసం మహిళా సంఘాల సభ్యులకు నిరీక్షణ తప్పడం లేదు. పాత బకాయిల జోలికి కొత్త ప్రభుత్వం వెళ్లకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 2020-21 నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వడ్డీ రాయితీ బకాయి రూ.68.66 కోట్లకు చేరుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 9,963 స్వశక్తి సంఘాలు, 411 గ్రామసంఘాలు, 12 మండల సంఘాలు, వీటికి అనుసంధానం చేస్తూ జిల్లా సమాఖ్య కూడా పనిచేస్తోంది. స్వశక్తి సంఘాల పరిధిలో 1,12,637 మంది సభ్యులు ఉన్నారు. వీరికి ప్రతి సంవత్సరం కోట్లలోనే వడ్డీలేని రుణాలను అందిస్తూ గ్రామీణాభివ ృద్ధి సంస్థ ముందంజలో నిలుస్తోంది. స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజీ అందించడంలో ఇబ్బందులు లేకపోయినా వడ్డీ రాయితీ మాత్రమే భారంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో 9,755 స్వశక్తి సంఘాలకు రూ.68.66 కోట్లు వడ్డీ రాయితీ రావాల్సి ఉంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో 9,051 సంఘాలకు రూ 20.67 కోట్లు రాయితీ రావాల్సి ఉంది. 2021-22లో 9,001 సంఘాలకు రూ.25.78 కోట్లు, 2022-23లో 9,755 సంఘాలకు రూ.22.21 కోట్లు వడ్డీ రాయితీ రావాల్సి ఉంది.

## ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే పుట్టాలని కోరుకుంటా: సీఎం చంద్రబాబు

రూపొందించుకుని ముందుకెళ్తున్నారు. ఒకప్పుడు ఆకాశవాణి తప్ప ఏమీ ఉండేవి కాదు. తర్వాత వార్తా పత్రికలు వచ్చాయి. తర్వాత సమాజంలోకి ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది. 2003లో అలిపిరిలో నాపై మావోయిస్టులు దాడి చేశారు. అప్పుడు ఒక్క జెమినీ మాత్రమే ఉంది... కానీ ఇప్పుడు అనేకం ఉన్నాయి. రవిశంకర్ లాంటి వ్యక్తులు అనేక ఛానల్స్ తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇంట్లోనే కూర్చుని ఛానల్ పెట్టుకునే ఆదాయాన్ని కూడా పొందే అవకాశం వచ్చింది. న్యూస్ పేపర్‌కు సర్క్యులేషన్, శాటిలైట్ ఛానల్‌కు టీఆర్పీ, యూట్యూబ్ ఛానల్‌కు వ్యూస్, సబ్‌స్క్రైబ్స్ ఉంటాయి. తెలుగు వన్ ఛానల్ ఇప్పటి వరకు 55 బిలియన్ వ్యూస్, 120 మిలియన్ల సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. 16 లక్షల వీడియోలను, 15 వందలకు పైగా సినిమాలు ఉన్నాయి. తిరుగులేని శక్తిగా తెలుగువన్ తయారైంది. కంఠంనేని రవిశంకర్ అమరావతి రాజధానిపైనా సినిమా కూడా తీశారు. నాడు భయపెట్టే పరిస్థితులు ఉన్నా వెనక్కి తగ్గకుండా న్యాయం, ధర్మోం అమరావతికి అన్యాయం జరిగిందని చెప్పి సినిమా తీశారు. సెన్సార్ పేరుతో విడుదల కానివ్వకుండా చేస్తే యూట్యూబ్‌లో వదిలారు. 2000 మంది పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించారు. ఆయన సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలుపుతున్నాను. తెలుగు వన్ స్ఫూర్తి పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలుపుతున్నాను.

**ఈనాడు చొరవతో ఎన్టీఆర్ 30 రోజుల్లోనే మళ్లీ సీఎం**

నేను అరెస్టైన సమయంలో హైదరాబాద్‌లో మీరు పోరాడిన విధానం నా జీవితంలో మర్చిపోలేను. మనం మంచిపని చేస్తే ప్రజలు మర్చిపోతారు అని అంటుంటారు... కానీ ఏ విధంగా ప్రజలు స్పందిస్తారనేది అరెస్టు సమయంలో చూశాను. ఆగస్టు సంక్షోభం వచ్చినప్పుడు ఎన్టీఆర్‌కు మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నా సీఎం పదవి నుంచి దించేశారు. ఆ సమయంలో ఈనాడు దినపత్రిక చూపిన చొరవతో 30 రోజుల్లోనే తిరిగి ఎన్టీఆర్ మళ్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. పేదరికాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పీ4 ద్వారా అత్యున్నత స్థాయిలో ఉన్నవారు కింద స్థాయిలో ఉన్నవారిని దత్తత తీసుకుంటే మనతో సమానంగా పైకి వస్తారు. ఎన్టీఆర్ కూడా సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన ఆత్మవిశ్వాసంతో పైకొచ్చారు. మళ్లీ ఎన్టీఆర్ లాంటి వ్యక్తులు రారు..ఆయనతో పోల్చుకోవాలంటే మళ్లీ ఆయనే జన్మించాలి.

**అగ్రభాగాన తెలుగువారే ఉంటారు** 1995-96లో తెలుగు ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మాత్రమే ఉండేవి. మన తెలుగువారి భవిష్యత్ మారే పరిస్థితి రావాలంటే ఐటీని అందిపుచ్చుకోవాలని నిర?యించుకున్నాను. ఐటీని ప్రమోట్ చేయాలనే హైటెక్ సిటీ నిర్మించా. మన వారికి పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాం. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా ఇండియన్స్ ఉంటారు, అందులో అగ్రభాగాన తెలుగువారు ఉన్నారు. హైటెక్ సిటీ నిర్మిస్తుంటే అందరూ నవ్వారు..కానీ తర్వాత దాని ఫలాలు అందుతున్నాయి. ప్రస్తుత సమయంలో కష్టపడాల్సిన అవసరం లేదు...స్మార్ట్‌గా చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో హిస్టారికల్ సమాచారం ఉంది. ఏ రంగం తీసుకున్నా ఇప్పుడు ఏఐ వచ్చింది. రియల్ టైంలో డేటా సేకరించే అవకాశం వచ్చింది. నాడు హైటెక్ సిటీ, ఐటీ గురించి మాట్లాడాను...ఇప్పుడు ఏఐతో క్వాంటమ్ వ్యాలీ అని చెప్తున్నాను. 2047 నాటికి ప్రపంచలో ఇండియన్స్ ముందుంటే అందులో తెలుగువారు అగ్రభాగాన ఉండాలనేది నా నా ఆశయం..ఇది సాధ్యమవుతుంది. భారతీయులతో పోటీ పడేవారు ప్రపంచంలో ఎక్కడా లేరు.

**అమరావతి నిర్మించే అద ృష్టం దక్కింది** క్రియేట్ ఎకానమీలో రెండు సిటీలు రూపొందిస్తున్నారు..ఒకటి ముంబై, రెండోది అమరావతి. అమరావతి క్రియేట్ ఎకానమీకి చిరునామాగా ఉంటుంది. అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ అవతరించింది. 1995 నుంచి 2000 వరకు బ్లూ ప్రింట్ రెడీ చేసి ఔటర్ రింగ్ రోడ్, ఎయిర్ పోర్టు, జీనోమ్ వ్యాలీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేశాం. మీ అందరి ఆశీర్వాదాలతో నాకు మరో అవకాశం దక్కింది. హైదరాబాద్‌ను అప్పట్లో అభివ ృద్ధి చేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు మరోనగరం అమరావతిని తెలుగుజాతికి అందించే అద ృష్టం దక్కింది. భవిష్యత్తులో అమరావతి, హైదరాబాద్ మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాయి.

**వ్యక్తిత్వ హననంతో సమాజానికి హాని** ఏది చేయాలన్నా విశ్వసనీయత అవసరం. ఎన్జీవో, మీడియాకు విశ్వసనీయత ఉండాలి. స్వాతంత్ర్యోద్యమ సమయంలో పత్రికలు, జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. కానీ ఇప్పుడు పోటీ ప్రపంచంలో విలువలు పడిపోతున్నాయి. సోషల్ మీడియాతో ఎంత లాభం ఉందో..అంతనష్టం ఉంది. సోషల్ మీడియాను వేదికగా తీసుకని వ్యక్తిత్వ హననం, తప్పుడు సమాచారానికి పాల్పడుతున్నారు. దీనిపై నియంత్రణ అవసరం. ఇళ్లలో ఉండే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే సమాజానికి హాని కలుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిష్పక్షపాత మీడియాను ప్రోత్సహించే అంశంపై ఆలోచిస్తాయి. దుర్మార్గపు ఆలోచన చేసే వారిని నియంత్రించాల్సి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## టీడీపీలో 'మహా' సందడి

### ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో ఏర్పాట్లు

జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గస్థాయి మహానాడుల నిర్వహణకు అక్కడి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొండపి, కనిగిరి, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల మినీ మహానాడులు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో సోమవారం జరగనున్నాయి. గిద్దలూరు నియోజకవర్గ మహానాడు ఈనెల 20న గిద్దలూరులో నిర్వహించనున్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ మినీ మహానాడు 22వతేదీన ఒంగోలు నగర పరి?ధిలోని త్రోవగుంటరోడ్డులో ఉన్న విష?ప్రియ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేశారు. ఒంగోలు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలకు సంబంధించి సోమవారం స్పష్టత రానుంది. ఒంగోలు పార్లమెంట్‌స్థాయి మినీమహానాడు ఈనెల 23వతేదీన ఒంగోలులో జరగనుంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యవేక్షణలో దానిని నిర్వహించనున్నారు.

**ప్రజా సమస్యలపై చర్చించి తీర్మానాలు** మినీ మహానాడుల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజా సమస్యలు, అభివ ృద్ధి అంశాలపై చర్చించి తీర్మానాలు చేసి రాష్ట్ర పార్టీకి పంపాలని అధిషా'నం అదేశించింది. ఇదిలా ఉండగా కడపలో ఈనెల 27నుంచి 29 వరకు జరగనున్న టీడీపీ మహానాడుకు జిల్లా నుంచి పార్టీశ్రేణులు భారీగా తరలివెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పలువురు నాయకులు కడప నగరంలో బసకు సంబంధించి సొంత ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. మొత్తం మీద నవ్యాంధ్రలో రెండోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం తొలిసారిగా మహానాడులు జరగనుండగా టీడీపీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది.

# లిక్కర్ స్కామ్‌లో అసలు విలన్ ఎవరు

**ఇప్పటిదాకా తేలింది పాత్రధారులే**
**తెరవెనుక ముఖ్య సూత్రధారి ఎవరు?**
**సొమ్ము పొందిన ఆ లబ్ధిదారు ఎవరో?**
**ముడుపుల సొమ్ము ఏమైంది?**
**ఆ దిశగా సిట్ అధికారుల విచారణ**
**కస్టడీలో నోరు విప్పని నిందితులు**
**ఆధునిక టెక్నాలజీ సాయంతో దర్యాప్తు**
**నిందితుల ఆస్తులు, లావాదేవీలపై ఆరా**
**కొలిక్కి రావడానికి మరికొంత సమయం?**


వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంలో సిట్ ఇప్పటికే పెద్ద తలకాయలను అరెస్ట్ చేసింది. వారిలో నాటి సీఎం జగన్ కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ కృష?మోహన్‌రెడ్డి, ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి, భారతీ సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ ఉన్నారు. ఈ కేసులో పెద్దలు ఇంకా ఎవరెవరున్నారు? తర్వాత వంతు ఎవరిది? తదుపరి ఏం జరగనున్నది?

మద్యం స్కామ్‌లో ఎంపీ మి?థున్‌రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని సిట్ అధికారులు విచారించారు. అరెస్ట్ చేసిన వారినీ కస్టడీలోకి తీసుకుని విచారించారు. కానీ అసలు సూత్రధారి ఎవరన్నది వారు నోరు విప్పలేదు. ఈ స్కామ్‌లో తెరవెనుక ఉండి నడిపించింది ఎవరు? అసలైన విలన్ ఎవరు? ముడుపులు తీసుకొని అంతిమంగా లబ్ధిపొందినది ఎవరు? ఎవరి అరెస్టతో ఈ కేసు కొలిక్కి వస్తుంది? అన్నది తేలాల్సి ఉంది. ఢిల్లీ లిక్కర్ కేసును తలదన్నేలా ఏపీ మద్యం కేసు విచారణ కీలక మలుపులు తిరుగుతోంది. నాటి బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రసాద్ ఇచ్చిన కీలక వాంగ్మూలం ఆధారంగా సిట్ అధికారులు తీగలాగారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని విచారించిన తర్వాతే పాత్రధారుల డొంక కదిలింది. ఎవరెవరు ఏమేం చేశారో గుట్టు రట్టయింది. ఇక తేలాల్సింది ఈ స్కామ్‌ను వెనక ఉండి నడిపించిన ఆ సూపర్ విలన్ ఎవరన్నదే. రాజ్ కసిరెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డిల బ ృంద మే కలిసి 3,200 కోట్ల మద్యం స్కామ్‌కు పాల్పడలేరు. తెరవెనక ఓ బలమైన శక్తి ఉండి నడిపిస్తేనే వీళ్లు పాత్రధారులుగా ముందుండి లిక్కర్ దందా నడిపారన్నది సుస్పష్టం. కానీ వాళ్లు నోరు విప్పడానికి ససేమిరా అంటున్నారు. తెరవెనుక ఏదో ఓ శక్తికి భయపడి నిజాలు మాట్లాడేందుకు జంకుతున్నారు. తమతో ఇన్ని అక్రమాలు చేయించింది ఎవరో పేరు చెబితే తమకు అదే చివరి రోజు అవుతుందేమోనన్న భయం వారిని వెంటాడుతోంది. దీంతో ఈ కేసులో అసలు లబ్ధిదారు ఎవరు? లిక్కర్ సొమ్మును తెగమింగిన గజదొంగ ఎవరో తెలిసేదెట్టా? అన్న సంశయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేసు విచారణకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని సిట్ భావిస్తోంది. ఇప్పటిదాకా అరెస్ట్ అయిన వారిని దశలవారీగా కస్టడీలోకి తీసుకొని కీలక సమాచారం రాబట్టాలనుకుంటోంది. లిక్కర్ సిండికేట్ నుంచి వసూలు చేసిన ముడుపులను ఎటు మళ్లించారు? ఎక్కడ పెట్టుబడులు పెట్టారు? గోల్డ్‌బాండ్స్‌లో పెట్టిన పెట్టుబడులు ఏమయ్యాయి? వంటి వివరాలను తెలుసుకోనున్నట్టు సమాచారం. అలాగే దుబాయి, బెంగళూరు, న్యూఢిల్లీ, గుర్‌గావ్, హైదరాబాద్, విశాఖ, తదితర ప్రాంతాల్లో రియల్ పెట్టుబడుల గురించి ఆరా తీయనున్నారని తెలిసింది. ఇందుకోసం రాజ్ కసిరెడ్డి, ధనుంజయ్ రెడ్డిల ఆర్థిక లావాదేవీలన్నింటిని దర్యాప్తు అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంకా పలు కొత్త పేర్లు తెరమీదకు వస్తున్నట్లు తెలిసింది.

## స్వర్ణ రథంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 18పల్లె వెలుగు** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామివారి స్వర్ణరథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీవారి ఉత్సవర్లను వసంత మండపానికి వేంచేపు చేసి ఆస్థానం చేపట్టారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు స్వర?రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో పి.వరలక్ష్మి, ఈఈ జగన్మోహన్ రెడ్డి, డిప్యూటీ ఈవో శ్రీ దామోదరం, ఏఈవో ఎం. గోపినాథ్, సూపరింటెండెంట్ వి.రమేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు డి.మునికుమార్, ఎం ధోనీ శేఖర్ , ఇతర ఇంజనీరింగ్ అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## డిప్యూటీ మేయర్ జనసేనదే?

మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ పదవిపై కూటమి పార్టీల మధ్య ఎట్టకేలకు అవగాహన ఒప్పందం కుదిరినట్టు తెలిసింది. డిప్యూటీ మేయర్ పదవి కోసం ఆదివారం రాత్రి వరకు హెూటల్ దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టులో కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, మేయర్ సుదీర్ఘంగా చర్చించి అవగాహనకు వచ్చినట్టు సమాచారం. డిప్యూటీ మేయర్ పదవి తమకే కావాలని జనసేన నాయకులు గట్టిగా పట్టుబట్టడంతో టీడీపీ నేతలు అంగీకరించాల్సి వచ్చినట్టు తెలిసింది. అయితే అభ్యర్థి ఎవరనే దానిపై మాత్రం జనసేన నేతలు ఒక నిర?యానికి రాలేదని భోగట్టా. 74వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి, 43వ వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ పేర్లను వారు ప్రతిపాదించినట్టు తెలిసింది. అయితే ఉషశ్రీ వైసీపీ నుంచి కార్పొరేటర్‌గా గెలిచి ఇటీవలే జనసేనలో చేరినందున ఆమె అభ్యర్థిత్వం పట్ల ఆ పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. డిప్యూటీ మేయర్ పదవికి సాంకేతికంగా కూడా ఆమె అనర్హురాలని వాదిస్తున్నట్టు తెలిసింది. జనసేన నుంచి కార్పొరేటర్‌గా గెలిచిన వారికే అవకాశం కల్పించాలని కోరుతున్నట్టు తెలియవచ్చింది. జనసేన నుంచి కార్పొరేటర్‌గా గెలిచిన భీశెట్టి వసంతలక్ష్మి పార్టీ ఫోర్ లీడర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు అవకాశం ఇవ్వాలనుకున్నా ఆమె సామాజిక వర్గానికి చెందిన పీలా శ్రీనివాసరావు మేయర్‌గా ఉండడం అడ్డంకిగా మారింది. మరో కార్పొరేటర్ అయిన పీతల మూర్తియాదవ్ తనకు పదవి వద్దని ఇంతకుముందే స్పష్టం చేశారు. కానీ జనసేనకు డిప్యూటీ మేయర్ పదవిని ఇవ్వాల్సిందేనంటూ పార్టీ అధిష్టానానికి ఆయన పలుమార్లు లేఖలు రాశారు. దీనిపై స్పందించిన అధిష్టానం డిప్యూటీ మేయర్ పోస్టును తీసుకోవాల్సిందేనని స్థానిక జనసేన ప్రజాప్రతినిధులకు ఆదేశించడంతో ఆ పదవి కోసం వారు గట్టిగా పట్టుబట్టినట్టు సమాచారం. వీరిద్దరిని మినహాయిస్తే చివరకు జనసేన నుంచి 64వ వార్డు కార్పొరేటర్‌గా గెలిచిన దల్లి గోవిందరెడ్డి మాత్రమే మిగిలారు. దీంతో ఆయనకే ఈ పదవి లభించవచ్చని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. కానీ ఉషశ్రీ కోసం జనసేనలోని కొందరు ప్రజాప్రతినిధులు బలంగా పట్టుబడుతుండడంతో ఆమె కూడా పోటీలో నిలిచినట్టయింది. జనసేనకే ఈ పోస్టును కేటాయించినట్టయితే టీడీపీ నుంచి డిప్యూటీ మేయర్ పదవిని ఆశించిన 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శీనివాసరావులకు నిరాశే మిగిలినట్టవుతుంది. యాదవ మహిళకు డిప్యూటీ మేయర్‌గా అవకాశం కల్పించకపోతే ఆ సామాజిక వర్గం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురుకావచ్చని పలువురు టీడీపీ కార్పొరేటర్లు అసంత ృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది.

# చరిత్రకు కావ్యానికి తేడా ఏమిటి...?

## ఒకసారి చారిత్రకుడు మరియు కవి ఒక ప్రాచీన దేవాలయం వెలుపల కలుసుకున్నారు.



**మంత్రాలయం మే18 పల్లె వెలుగు (ప్రతినిధి)** దేవాలయం శిథిలావస్థలో ఉందని. చారిత్రకుడు అన్నాడు ఈదేవాలయాన్ని 1235 సంవత్సరంలో రాజాధిరాజు విక్రమ సింహుడు నిర్మించాడు. 1290లో ముస్లిం దండయాత్రలో ధ్వంసమైంది. కవి నవ్వుతూ అన్నాడు. ఈగోపురాల కింద ఏదో దుఃఖం ఊపిరి పీలుస్తోంది! ఈశిథిలం ఒక వేదన, ఒక ప్రేమకథ వంటిది! ఇక్కడే చరిత్ర మరియు కావ్యం మధ్య తేడా స్పష్టమవుతుంది. చరిత్ర అంటే ఏమిటి? చరిత్ర అనేది ఘటించిన వాస్తవసంఘటనల మేళవింపు. అది తార్కికంగా ఆధారాలు, తారీఖులు, మూలాలను ఆధారంగా తీసుకుని నిర్మించ బడుతుంది. రచయిత నిరపేక్షంగా, ప్రత్యక్ష ఆధారాల మీద ఆధారపడాలి. **ఉదా:** బాబర్ భారత్‌కు 1526లో వచ్చాడు, మొదటి పానిపట్టు యుద్ధంలో ఇబ్రహీం లోడీని ఓడించాడు. కావ్యం అంటే ఏమిటి? కావ్యం అనేది భావోద్వేగాల, కల్పనాశక్తి ఆధారంగా ఉంటుంది. ఇది అసలు జరిగినా, జరగక పోయినా భావ ప్రపంచంలో జీవిస్తుంది. కవి మనసు స్పందనలను పాఠకుడి హృదయంలో రేకెత్తించాలన్న ఉద్దేశంతో రచిస్తాడు. ఉదా: ఒక వీరుడు చివరి ఊపిరితో శత్రువుని గుండెలలో ఖడ్గం దించాడని రాస్తే, అది కావ్యం! భారతీయ దృక్పథం ఇతి-హాస ఇక కావ్యం ఇతి-హాస అంటే ఇది జరిగినట్లు అని అర్థం. మన పురాణాలు రామాయణం, మహాభారతం చరిత్రగా కాదని, కావ్యాలని, కానవాటిలో చరిత్ర ఆధారాలు ఉన్నాయని పండితులు చెబుతారు. ఉదా: వాల్మీకి ఒక చరిత్రకారుడి కన్నా గొప్ప కవివలె రాశాడు. కానీ కాళిదాసు "రఘువంశం"లో రాముని వంశచరిత్రను "కావ్యాత్మకంగా" వరి?ంచాడు. ఒకే ఘటన, రెండు కోణాలు ఉదాహరణ: భగత్ సింగ్ చరిత్రకారుడు రాస్తాడు. కవి రాస్తాడు. గిలోటిన్ తల కత్తెర వేయక ముందే స్వేఛ్ఛకే ముద్దిచ్చిన వాడు భగత్ సింగ్! సంక్షిప్తంగా చరిత్ర మేధస్సును ఆకట్టుకుంటుంది. కావ్యం మనసును కదిలిస్తుంది. రెండింటిమధ్య తేడా ఉండాలి, కానీ అనుసంధానమూ అవసరం. ఒకటి వాస్తవికతకు మూలం అయితే, మరొకటి విలువలకు ఆలంబనం. చివరగా నేనేమంటానంటే. భారత సంస్కృతి ఎప్పుడూ ఈరెండు ప్రవాహాల మధ్యన నడిచింది. చరిత్ర వాస్తవాన్ని కాపాడుతుంది. కావ్యం విలువల్ని నిర్మిస్తుంది. ఇప్పటి కాలంలో సామాజిక మాధ్యమాలలో ఈకోణాల్లో చూడవచ్చు.

# తెరవెనుక నిజమైన నిఘా యోధులకు మోడీ సెల్యూట్



**మంత్రాలయం మే18 (పల్లె వెలుగు (ప్రతినిధి)** నాయకులు సాధారణంగా తమ నిఘా సంస్థల గురించి ప్రస్తావించరు. కానీ మోడీ అన్నారు..తెరవెనుక నిజమైన యోధులకు సెల్యూట్ నేడు. బ్రహ్మోస్ క్షిపణి పాకిస్తాన్ లక్ష్యాల ను ఖచ్చితమైన ఖచ్చితత్వంతో ఢీకొట్టిన అప్పుడు, దాని వెనుక రా నిఘా ఉంది.యుద్ధాలు కేవలం ఆయుధాలతోనే కాదు, సమాచారంతో కూడా గెలుస్తారు! దేశానికి రాజకీయ సంకల్పంతో కూడిన నాయకత్వం లభించినప్పుడే రా వంటి సంస్థలు బలంగా మారతాయి. అప్పుడే ఆపరేషన్లు విజయవంతం అవుతాయి, అప్పుడే శత్రువు షాక్ అవుతాడు. సైనికులను కలవడానికి ప్రధాని మోదీజీ ఆరోజు వైమానిక దళ స్థావరానికి వచ్చినప్పుడు, ఈసందేశం వ్యాపించింది. మన నాయకుడు కార్యాలయంలో కూర్చోవడం మాత్రమే కాదు, ఆయన మనతో పాటు క్షేత్రస్థాయిలో కూడా ఉన్నారు. ఈవిశ్వాసం వంటి సంస్థలకు రెక్కలు ఇస్తుంది. ఇది భారతదేశ నిజమైన శక్తి అదృశ్య యోధుల అదుతేమైన శౌర్యం! మీసహకారం, మద్దతు, ప్రోత్సాహం,ఎక్కువ అవసరం. ఎక్కువమందికి చేరాలంటే మీరు కామెంట్స్ రాయండి, నవభారతీయులలో దేశభక్తినీ, జాతీయ వాదాన్ని, స్వాభిమానాన్ని, హిందుత్వాన్ని మేలుకొల్పటాడనికి మీవంతు బాధ్యతను నెరవేర్చండి.

# భారత్లో కొత్త సిద్ధాంతం మొదలైంది.



**మంత్రాలయం మే18 పల్లె వెలుగు (ప్రతినిధి)** జాన్ స్పెన్సర్ ఆపరేషన్ సిందూర్తో భారత్లో కొత్త సిద్ధాంతం ఆరంభమైందని యూఎస్ యుద్ధ నిపుణుడు జాన్ స్పెన్సర్ అభిప్రాయ పడ్డారు. ఇకపై పాక్ నుంచి ఉగ్రదాడి జరిగితే దానిని యుద్ధం గానే పరిగణించేలా పరిస్థితి ఏర్పడిందన్నారు. పాక్ దాడిని భారత్ ఒంటరిగా ఎదుర్కొంది. వేరే దేశాల దౌత్య పరమైన సాయం కోరలేదు. దీంతో సార్వభౌమాధికారాన్ని పూర్తి స్థాయిలో కాపాడుకుంది. భారత రక్షణ సామర్థ్యం ఎలా ఉందో ప్రత్యక్షంగా చూపించింది అని అన్నారు.

# క్రమశిక్షణకు పునాది శారద విద్యా పీఠం





**నంద్యాల ప్రతినిధి. మే 18 . (పల్లె వెలుగు ):**నంద్యాల ఫరూక్ నగర్ లోని శ్రీ శారదా విద్యా పీఠం లో చదువుకుంటున్న విద్యార్థి,విద్యార్థినులు 2024-2025 వ సంవత్సరం సంబంధించి జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులు పైబడి ఉత్తమ ఫలితాలు సాధించిన 13 మందికి నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం, వాసవి జాగృతి క్లబ్ ల ఆధ్వర్యంలో అధ్యక్షుడు బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త సహకారంతో ప్రోత్సాహకంగా మెమెంటోస్ ఇవ్వడమైనది.అలాగే పిల్లలు ఇంత ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఆచార్యుల వార్లకు, మాతాజీ వార్లకు స్కూల్ కి సంబంధించిన దుస్తులు ఇవ్వడమైనది.ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్త మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రమశిక్షణ, అలవాట్లు,పెద్దలపట్ల, ఉపాధ్యాయుల పట్ల గౌరవం లాంటి మంచి నడవడికను శారద విద్యాపీఠం స్కూల్ నుంచే నేర్చుకోగలము, ఈ స్కూల్లో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాలో ఉన్నారు, భవిష్యత్తులో మీరు కూడా బాగా చదువుకొని ఉన్న స్థానాలు చేరుకొని పేద విద్యార్థులకు మీ వంతు సహాయం చేయాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమాన్ని మా సంఘం తరపున నిర్వహించడానికి కారణమైన శ్రీ శారదా విద్యాపీఠం ప్రబంధకారిణి సభ్యురాలు వసుంధర దేవి కి కృతజ్ఞతలు తెలిపి,సన్మానించారు. ముమ్ముందు పాఠశాలకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైన మావంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాధ్యులు ప్రముఖ వైద్యుడు గెలివిసహదేవుడు,ప్రధానోపాధ్యాయుడు వెంకట కృష?య్య, సభ్యులు ముతాల నాగరాజు,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు మల్లిపెద్ది నాగరాజు,బొగ్గరపు జనార్ధన్, కశెట్టి చంద్రశేఖర్,కోశాధికారి మామిళ్ల నాగరాజు,కార్యదర్శి పోలా అనిల్, నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరకు శ్రీనివాస దత్తాత్రేయ,కోశాధికారి తేజ, వాసవి జాగృతి క్లబ్ డిప్యూటీ గవర్నర్ బొగ్గరపు పుష్పలత, పాఠశాల అధ్యాపకులు,సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.





# నంద్యాల నుంచి అరుణచలం కు స్పెషల్ బస్సు - డి ఏమ్ గంగాధర



**నంద్యాల ప్రతినిధి. మే 18 . పల్లె వెలుగు ):**నంద్యాల డిపో నందు గత రెండు సంవ్సతరాల నుండి ప్రతి నెల పౌర?మి రోజులలో అరుణాచలం కి సూపర్ లగ్జరీ (2o2) స్పెషల్ బస్సు నడుపబడుచున్నది. జూన్ నెల కూడా అనగా 11.06.25 వ తేదిన ఉదయం 07:30 గం., అరుణాచలం కు బస్సు నడపడం జరుగుతుంది. అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడినది . రానుపోను చార్జి రిజర్వేషన్ తో కలిపి 1750 రూపాయలు అగును. నంద్యాల పట్టణ మరియు చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగపరుచుకోవలసిందిగా డిపో మేనేజర్ ఏ. గంగాధర రావు తెలిపారు.

**సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు** సరస్వతినదీ పుష్కరాల సందరరేగా ఈనెల 15 నుంచి 26.5.25 వరకు నంద్యాల డిపో నుండి సరస్వతీ దామం -పుష్కర యాత్ర సందరరేగా అధునాతన సూపర్ లగ్జరీ బస్సు కాళేశ్వరం వరకు వెళ్ళనున్నట్లు తెలిపారు. అక్కడ పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం మహాకాళేశ్వరుని దర్శనం అయిన తరువాత రామప్ప దేవాలయం, వరంగల్ వేయిస్తంభాల మండపం భద్రకాళి దర్శనం, ధర్మపురిలో స్నానాలు లక్ష్మీ నరసింహస్వామి దర్శనం అనంతరం, కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడ క్షేత్ర దర్శనం అనంతరం హైదరాబాదు మీదుగా నంద్యాల చేరును. ఒక సమూహంగా 35 మంది వస్తే బస్సు పంపబడును. ధార్మిక సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు తదితరులు ఒకగ్రూప్ గా వస్తె పైన తెలుపబడిన ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయటం జరుగుతుంది. దీనికి సంబంధించి ఒక్కొక్కరికి రానుపోను చార్జి సుమారుగా 2400/- రూపాయలు అగును. ఇతర వివరముల కొరకు 7382873615 , 9505065651 , 9959225800ఫోన్ నెంబర్లకి సంప్రదించవలెను.

# దేశ భక్తి ఉట్టిపడేలా నంద్యాలలో తిరంగా యాత్ర





## కుల మతాలకు అతీతంగా వేలాది మంది నంద్యాల ప్రజలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెంట తిరంగా యాత్రలో భారత్ వైపు చూసే తీవ్రవాధులు ఎక్కడ దాగి ఉన్న వెతికి వేటాడి చంపడమే ఇండియన్ ఆర్మీ లక్ష్యం. భారత ప్రజలకు ప్రభుత్వం ఆయుధాలు ఇస్తే పాకిస్తాన్ లోకి వెళ్లి తీవ్రవాదుల తలలు నరుకుతాం అన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి. మే 18 .పల్లె వెలుగు):**అందమైన సుందర కాశ్మీర్ ను చూసి వద్దాం అనుకున్న పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపితే తీవ్రవాదలు కాశ్మీర్ లోని పహల్గాం లో దాడి చేసి మత పరంగా విభజించి కేవలం హిందువులను వారి పిల్లలు, భార్యల ముందే అతి దారుణంగా హత్య చేయడం ఎంతో భాధేస్తోందని, ఇలాంటి ముష్కరులకు భూమి మీద బ్రతికే అర్హత లేదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.భారత త్రివిధ దళాలు పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాధులపై నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ అదుతేంగా విజయం సాధించిన సందర్భంగా ఆదివారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వంలో భారీ తిరంగా ర్యాలీ నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి గాంధీ చౌక్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాధాలతో ఉత్సహంగా సాగి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ చౌక్ లోనే సైనికులు, మాజీ సైనికులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆధ్వర్యంలో సన్మానం చేసి, అమర జవాన్ మురళీ నాయక్ కు, పహల్గాం మృతులకు సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుం దని, పాకిస్తాన్ పై భారత్ ముందు యుద్ధం మొదలు పెట్టలేదన్నారు. అయితే భారత్ జోలికి వస్తే తాటా తీస్తామని భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్ధమయ్యేలా నిరూపించారని. ఆపరేషన్ సింధూర్ ఇది టైటిల్ మాత్రమేనని అసలు సినిమా ముందుందని మన రక్షణ, హెూం మంత్రులు ఇప్పటికే చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాధులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి



బుద్ధి చెప్పడం జరిగిందని, ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు. మా నంద్యాల ప్రజలకు ప్రభుత్వం తుపాకులు ఇస్తే పాకిస్తాన్ లోకి వెళ్లి తీవ్రవాధుల తలలు తెస్తాం అంటూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం తో ప్రసంగించారు.ఈ తిరంగా ర్యాలీలో నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారటీ పైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్, టీడీపీ యువనేత ఎన్ ఎం డీ ఫిరోజ్, శ్రీ రామకృష? విద్యాసంస్థల అధినేత డాక్టర్. జి. రామకృషా? రెడ్డి, దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ బాబన్, సెంట్రల్ సివిల్ సప్లయ్ కమిటీ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు, బార్ అసోసియేషన్, నంద్యాల వైద్యుల సంఘం, పలు విద్యాసంస్థల అధినేతలు, అధ్యాపకులు, ఉపాధ్యాయ , ఉద్యోగ, విద్యార్థి, మహిళా, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, ఎన్ సి సి విద్యార్థులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# రాయితీపై పశువుల దాణా పంపిణీ.

**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో పశుపోషకులకు 50 శాతం రాయితీపై పశువుల దాణాను స్థానిక పశువుల ఆసుపత్రి వద్ద గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి, పశు వైద్యశాల అధికారి బాబా ఫక్రుద్దీన్, సర్పంచ్ శేఖర్, పంపిణీ చేశారు. ఈ దాణాలో 25 శాతం మాంసకృత్తులు ఉంటాయని పశు వైద్య అధికారిపశు పోషకులకు వివరించారు. వేసవిలో వీటి ద్వారా పాల దిగుబడి, వెన్న శాతం తగ్గకుండా ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని వెల్లడించారు. పశుపోషకులు 80 శాతం రాయితీతో పశువులకు ఆవులకు, ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు ఇన్సూరెన్స్ చేయించుకోవడం ద్వారా పశువులు, ఆవులకు, ఎంతో రక్షణ ఉంటుందని అన్నారు. ప్రభుత్వము వేసవిలో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పశు పోషకులకు వివరించారు. విపత్తుల వల్ల అకాల వర్షం పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా చెట్ల కింద వారి పశువులను,గొర్రెలు మేకలను నిలపరాదన్నారు. పశువులను మేపునకు తీసుకున్న తదుపరి లవణ మిశ్రమాలను అధికంగా పెట్టాలన్నారు. ప్రభుత్వం పశు పోషకుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తూ చేయూత నిస్తున్నట్టు బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన



పశు పోషకులు 50 కిలోల దాణా 1110 రూపాయలు ఉండగా 50 శాతం రాయితీ పోను 555 రూపాయలు మాత్రమే పశుపోషకులు చెల్లించాలన్నారు. కిలో దాణా 11 రూపాయలకు ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఒక్కొక్క రైతుకు నెలకు 150 కిలోల వంతున మూడు నెలలకు 450 కిలోలు 50 శాతం రాయితీపై నాణ్యమైన దాణాను పశువులు ఉన్న రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్ బాలేశ్వర్ రెడ్డి, సర్పంచ్ శేఖర్, పశువైద్యాధికారి డాక్టర్ బాబా ఫక్రుద్దీన్ పశు వైద్య సిబ్బంది, పశు పోషకులు, రైతులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



**కర్నూలు పల్లె వెలుగు.** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న తగరం గోపాల్ కు ఆర్థిక సహాయం

## ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5 లక్షల చెక్ అందించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు**.....రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట మేరకు అనారోగ్యంతో బాధపడుతున్న తగరం గోపాల్ కు ఆర్థిక సహాయం చేశారు.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తక్షణ ఆర్థిక సహాయం గా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తగరం గోపాల్ కు ఐదు లక్షల రూపాయల చెక్ ను అందచేశారు..శనివారం కర్నూలు నగరంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా దేవనకొండ మండలం నేలతల మర్రి గ్రామ నివాసి తగరం సువర?మ్మ తన భర్త తగరం గోపాల్ రక్త సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడని, ఇందుకు సంబంధించి ఇంజెక్షన్లు కు రూ.12 లక్షలు ఖర్చు అవుతుందని వేలూరు %జవీజ% ఆస్పత్రి డాక్టర్లు చెప్పారని, ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రి కి విన్నవించుకున్నారు..వెంటనే ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సువర?మ్మ భర్త వైద్య సేవల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తగరం గోపాల్ తమ్ముని కుమారుడు తగరం దినకర్ కు తక్షణ ఆర్థిక సహాయం గా రూ.5 లక్షల చెక్ ను అందించారు. ఈ సందర్భంగా తగరం సువర?మ్మ కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్న తమను ముఖ్యమంత్రి ఆదుకున్నారని, వారు చేసిన మేలు మరిచిపోలేని కృతజ్ఞతలు తెలిపారు.. అలాగే చెక్ అందించిన జిల్లా కలెక్టర్ కు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.

# 50% సబ్సిడీ మీద సమీ కృత దాన పంపిణీ



**పల్లె వెలుగు గడివేముల** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సమర్థత శాఖ నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో 50% దానా పంపిణీ ప్రభుత్వం ఇచ్చే దాన పశువులకు పోష్టికమైన ఆహారం పశువుల నుంచి వెన్న శాతం కూడా ఎక్కువ ఉంటుందని డాక్టర్ ఫక్రుద్దీన్ తెలిపారు భారత్ పశు దన్ యాప్ లో రైతు పేరు నమోదయి ఉండాలి పశువులకు టీకాలు వేసి ఉండాలి కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగి పాడి రైతులకు మాత్రమే ప్రారంభంగా ఒక రైతుకి ఒక బ్యాగ్ మాత్రమే మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో మీ పేర్లు నమోదు చేసుకుని ఉండవలెను ఎస్సీ ఎస్టీ నిష్పత్తి ఆధారంగా రైతు సేవ కేంద్రంలో పశువుల దాన కేటాయింపులు ఉండును 50 కేజీల దాన సంచి పూర్తి ధర 1110 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ 555 రూపాయలు సమీకృత దాన కావలసిన రైతులకు మీ దగ్గరలోని రైతు సేవ కేంద్రంలో గాని మీ పశువు వైద్యాధికారిణి గాని సంప్రదించండి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒడ్డు లక్ష్మీదేవి. తూము బాలిష్ రెడ్డి. మంగలి సాములు. పెద్ద స్వామి. గరిటయ్య. రామదాసు. మరియు సర్పంచ్ శేఖర్. పాడి రైతులకు దానా పంపిణీ చేయడం జరిగింది

# భగవంతుని చూడాలంటే రోజూ ఎంత సమయం పూజ, జపం, చేయాలి

, ఎన్ని సంవత్సరాలు చేయాలి, ఏ మంత్రాన్ని ఎంత సాధనచేయాలి?" అని కొంతమంది అడుగుతూ ఉంటారు. మరికొంతమంది దేవుడుంటే చూపించండి, దాని కోసం మీరు చెప్పినంత సాధన చేస్తాం, చూపించగలరా అనికూడా ప్రశ్నిస్తుంటారు. ఇలా ప్రశ్నించే వారికి మహాత్ముల సమాధానం గమనిద్దాం ఒకసారి వివేకానంద స్వామి తన గురువు అయినట్టి రామకృష? పరమహంసను కూడా ఇలాగే "దేవుడున్నాడా?" అని మనకంటే తలతిక్కగా ప్రశ్నించాడు. దానికి రామకృష? పరమహంస గారు "దేవుడు వున్నాడు!" అంటూ ప్రశాంతంగా సమాధానమిచ్చారు. దానితో వివేకానందుల వారికి సంతృప్తి కలగపోవటంతో "మీరు చూశారా ?"అంటూ మరొక మొండి ప్రశ్న వేశారు. అప్పుడు రామకృష? పరమహంస గారు "చిరునవ్వుతో దేవుడిని చూశాను. చూస్తున్నాను. నిన్నెలా చూస్తున్నానో ఆయననూ అలాగే చూస్తున్నాను,"అన్నారు. దానికి వివేకానంద గారు "మరి నేనూ చూడాలంటే ఏమిచేయాలి?" అని అడిగారు గురుదేవులను. గురుదేవులు వెంటనే వివేకానందుని మెడపట్టి పక్కనున్న నీటి తొట్లో ముంచి ఒక నిమిషం పాటు గిలగిలా కొట్టుకున్న తరువాత వదలి పెట్టారు. తర్వాత ప్రశాంతంగా వివేకానంద ను చూస్తూ "నీకు ఇప్పుడేమనిపించింది?"అంటూ అడిగారు. "గురుదేవా! మీరు నీటి తొట్టిలో నన్ను ముంచినప్పుడు 'ఇంకొక్క క్షణంగాలి లేకుంటే నేను బ్రతకలేనని భయం వేసింది, ఒక్క శ్వాస తప్ప ఇంకేమీ అవసరం లేదనిపించింది" అన్నారు వివేకానందులు.

వెంటనే గురుదేవులు వివరిస్తూ "శ్వాస కోసం నువ్వు ఆ క్షణం పడిన అదే ఆరాటం నీలో కలిగి, 'నీవు లేకుంటే నేను బ్రతకలేన'నే ఆర్తి నీలో కలిగిన మరుక్షణం ఆయన దర్శనమవుతుంది."వివరించారు పరమగురువు. అంత సాధన చేయాలి భగవద్దర్శనం కోసం! కానీ మనమేమో కొబ్బరికాయ కొట్టగానే ఆయన కనపడాలంటే ఎలా..? "స్వామీ నేను ఒక ఐదు గంటల పాటు నిన్ను తప్ప మరొకటి తలవకుండా ధ్యానిస్తాను. మిగతా సమయంలో నాబుద్ధి అలా అలా గాలికి తిరిగి చెత్త విషయాలు ఆలోచించుకుంటుంది, మరినువ్వు నాకు కనపడతావా, అంటే ఆయన నీకెలా కనపడతారు? నీకు భగవద్దర్శనం కావాలంటే ప్రతీ క్షణం ఆయన యందే నీ మనసు లగ్నం అయిఉండాలి! నువు భౌతికంగా ఏ పనిలో ఉన్నా నీ చిత్తమంతా అతని స్మరణలోనే ఉండాలి. అప్పుడే సర్వవ్యాపి అయిన జగద్రక్షకుడు ప్రతీ క్షణం నీతోనే ఉన్న భావన ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. నీ సాధన సమయానికి లోబడి కాకుండా ప్రతిక్షణం ఆయన నీకు ప్రసాదించిన భిక్ష అనే విషయాన్ని నీ మనసు అంగీకరించిన మరుక్షణం నీవు ఏ ధ్యానం పూజ చేయనక్కర లేకుండానే దర్శన భాగ్యం కలుగుతుంది. అందుకే వివేకానందులవారంటారొకచోట 'నీ పూజలు జపతపాలు, సాధనలూ ఏవీ..ఏవీ.. భగవంతుని దర్శింప జేయలేవు, కేవలం ఆయన కరుణతప్ప!'అని కనుక మనం చేసేవి బుద్ధిగా సక్రమంగా చేస్తూ వుంటే. మన మనస్సు పవిత్రమై, ఆయనను వదలి వుండలేని ఆర్తి మనలో కలుగుతుంది.

అప్పుడు లేగదూడ పిలుపువిన్న గోమాతలా పరుగుపరుగున ఆయనే వస్తాడు మనకేంటి తొందర ..?

పెరుమళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# నేడు కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ"

## -ఉ.9:30 గం.ల నుండి మ.12:30 గం. వరకే పిజిఆర్ఎస్

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. మే 18 . పల్లె వెలుగు** ఈ నెల 19వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ సూచనల మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లలోగా పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 19వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటా






## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ విజయానికి కృషి చేయాలి..

**కర్నూలు పల్లె వెలుగు**.......ఎం.పి బస్తిపాటి నాగరాజు

కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు తెలిపారు.. కర్నూలు నగరంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ హాల్ లో నిర్వహించిన కోడుమూరు నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరి తో కలిసి ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తల కృషితో నే కూటమి ప్రభుత్వం భారీ మెజారిటీతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు.. కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని, పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందన్నారు... రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన అందరూ కలసి కట్టుగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించిన ఎం.పి.. కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కే.డి.సి.సి.బి చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎం.కృష్ణాపురం గ్రామంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభం



## -ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. మే 18 . (పల్లె వెలుగు)**:గోస్పాడు మండలం ఎం.కృషా?పురం గ్రామంలో శ్రీ మీనాక్షి రెటీనా అండ్ కంప్లీట్ ఐ కేర్ వారి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పరివేక్షణలో ఎం.కృషా?పురం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శంకర్ రెడ్డి ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం అనేది చాలా గొప్ప కార్యక్రమం అన్నారు.చాలామంది వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలతో బాధపడుతుంటారన్నారు . 45 ఏళ్లు పైబడిన వారు తమ జీవితం సాఫీగా ముందుకు సాగాలంటే వారి పని వారు చేసుకోవాలంటే కళ్ళు బాగుండాలి వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న వారికి శ్రీ మీనాక్షి రెటీనా అండ్ కంప్లీట్ ఐ కేర్ సెంటర్ లో ఆపరేషన్ కూడా హాస్పిటల్ వారు చేస్తారన్నారు. ఎం.కృషా?పురంలో 60 మందికి డాక్టర్ బి.వి క్రాంతి కంటి పరీక్షలు నిర్వహించి వారికీ కావలసిన మాత్రలు అందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వారికి ఫిరోజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , గోస్పాడు



హుస్సేన్ , డాక్టర్ బి.వి. క్రాంతి , కసిరెడ్డి హేమసుందర్ రెడ్డి , ఎరువ ఓంకార్ రెడ్డి , గుండం కాంతారెడ్డి , కసిరెడ్డి శంకర్ రెడ్డి , ఎరువ ప్రభాకర్ రెడ్డి , ఎస్.నాగేశ్వర్ రెడ్డి , ముల్లా భాష , వెంకట నారాయణ రెడ్డి , నాగమద్దిలేటి , నట్ల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు









# శిరివెళ్ల మండల సమస్యలు పరిష్కరిస్తా - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

## ఎంపీ బైరెడ్డి శబరిని కలిసిన శిరివెళ్ల జనసేన నాయకులు.

శిరివెళ్ల. మే 18 . పల్లె వెలుగు ):ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లోని సమస్యలు దశల వారిగా పరిష్కరిస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.ఆదివారం శిరివెళ్ళ మండలం చిన్న కంబలూరు మెట్టవద్ద నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని శిరివెళ్ళ మండలం జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందరరేగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ మండల కేంద్రం శిరివెళ్ల, మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న

సమస్యలు జనసేన పార్టీ నాయకులు ప్రస్తావించడం జరిగింది.ఈ సందరరేగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ఎంపీని కలిసి వారిలో శిరివెళ్ళ మండల

జనసేన పార్టీ నాయకులు కోటపాడు మాజీ సర్పంచ్ ఓబుళ కొండారెడ్డి, పసుల నరేంద్ర, పెసరాయి చాంద్ బాషా, తలారి పెద్ద బాలయ్య, పటాన్ ఇబ్రహీం ఖాన్, తేజ, నాగరాజు శెట్టి, జిల్లెల విజయ సింహా రెడ్డి, గౌండ వలి, భవానీ శంకర్, నవీన్, సాయి , సి మధు తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త నాయకత్వం కోసం వేట మొదలు పెట్టిన టిడిపి అధిష్టానం







నంద్యాల రూరల్, మే 18 (పల్లె వెలుగు): టిడిపిలో వైసిపి కోవర్టులపై ఆదిస్థానం నిఘా మచ్చలేని నాయకులను ఇప్పటికే గుర్తించిన అధినాయకులు జిల్లాకు కొత్త అధ్యక్షుల ప్రకటన త్వరలో... ఇప్పటికే జాబితాను సిద్ధం చేసింది.. ఐదేళ్ళు అధికారానికి దూరంలో ఉన్న టిడిపి... జగన్ ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా టిడిపి .. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో ఎట్టకేలకు అధికారంలోకి వచ్చింది. 2024 ఎన్నికల్లో జనసేన, బిజెపితో జతకట్టిన టిడిపి కూటమి పేరుతొ ప్రజల్లోకి వెళ్లి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో.. ఐదేళ్ళ జగన్ ప్రభుత్వానికి బ్రేకులు పడటంతో కూటమి నేతలు, ముఖ్యంగా తెలుగు తమ్ముళ్ళు సంతోష పడ్డారు. ఐదేళ్ళ కాలంలో జగన్ ప్రభుత్వం పెట్టిన వేధింపులను ఎదుర్కొంటూ.. అటు నమ్మకున్న కార్యకర్తలకు, పార్టికి అండగా నిలబడ్డారు. ఫలితంగా గత ఎన్నికల్లో ఊహించిన దానికన్నా భారి విజయాన్ని కోటమి సొంతం చేసుకుంది. దీంతో కూటమి నేతలు సైతం తమకు రానున్న రోజుల్లో మంచి పదవులు దక్కుతాయని ఆశించారు. కాని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూటమిలోని బిజెపి, జనసేన విషయాన్ని పక్కన పెడితే.., తెలుగు తమ్ముళ్ళ మాత్రం తమ పరిస్టితి "పెన్నంలోనుంచి... పొయ్యిలో పడినట్టు.." ఐయిందని వాపోతున్నారు. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తీ అయిన సందరరేలో చర్చించుకోవడం విశేషం. టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు గత ఎన్నికల్లో భారీగా ఖర్చు చేసుకొని, కూటమిని అధికారంలోకి తీసుకోరావడానికి కృషి చేసిన తెలుగు తమ్ముళ్ళు.. టిడిపి అధిష్టానం పై గుర్రుగా ఉన్నారు. ఏరుదాటే వరకు.. ఏటి మల్లన్న... ! ఎరుదాటిన తరువాత బోడి మల్లన్న..! అని విధంగా తమ పార్టి నేతల తీరు ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కర్నూల్ ఉమ్మడి జిల్లాల్లో టిడిపి పరిస్తితి పై ఆపార్టీ నేతల ఎందుకు లేన్నా..? కడుపు చించుకుంటే కాళ్ళమీద పడినట్టు ఉంటుంది... చెప్పుకుంటూ లోలోన బాధపటడం తప్ప చేసిందేమీ లేదని.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు అయిపోయాయి.. ఇక తమ అవసరం ఏముందని? తమ పార్టీ పెద్దలు అనుకున్నారో ఏమో? . ఇప్పుడు కర్నూల్, నంద్యాల ఉమ్మడి జిల్లాలో మాత్రం.... ప్రభుత్వం మాదే (కూటమి)దే అయిన బయటినుంచి వచ్చిన వారికే.. అంటే వైసిపి నుంచి వచ్చిన వారికి పనులు అవుతున్నాయని తెలుగు తమ్ముళ్ళు ఆరోపిస్తున్నారు. పదవులు పంపినిలోను టిడిపిలో మొదటి నుంచి ఉన్నవారికి .. అంటే.. సీనియర్స్ కు ఏమాత్రం గుర్తింపు, న్యాయం జరుగడం లేదని టిడిపి తమ్ముళ్ళు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న మాటే.. కాని,,, తమ మాట ఏమాత్రం చెల్లుబాటు కావడం లేదని.. విపక్ష నేతల అంటే... వైసిపి నేతల మాటలు చెల్లుబాటు అవుతున్నాయని,, వారి పనులు తప్ప పనులు ఏమాత్రం జరుగడం లేదని తెలుగు తమ్ముల్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే కొందరు టిడిపి నేతలు వైసిపి కోవర్టులుగ వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్నికల్లో ఊరు, వాడ, వార్డు... వీధులు తిరిగి పార్టికి టికెట్ ఇచ్చిన వారిని... అసలు గెలువడం అసాధ్యం అన్న చోట్ల సైతం తాము... టిడిపి టికెట్ ఇచ్చిన అభ్యర్ధులను గెలిపించుకున్నామని తెలుగు తమ్ముళ్ళు గుర్తు చేసుకుంటున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో టిడిపి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన., పార్టీ పరిస్టితిని, పార్టి బలోపేతం చెయ్యడం, పార్టి కార్యకర్తలకు అండ నిలబడం పై గెలిచిన నాయకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలుగు తమ్ముళ్ళు తమ ఆవేదనను ఇటివల టిడిపి పార్టి అధిష్టానం దృష్టికి తీసుకువేల్లినట్టు సమాచారం. కర్నూల్, నంద్యాల ఉమ్మడి జిల్లాల్లో గెలిచిన నాయకులు పార్టి కోసం ఏమాత్రం కష్టపడటం లేదని, వారికీ సొంత ప్రయోజనాలు, సొంత వ్యాపారాలు, కమిషన్లె ముఖ్యమన్నట్టు వ్యవహరిస్తూ కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని తమ్ముళ్ళు ఆరోపిస్తున్నారు. పార్టి టికెట్ తో గెలిచిన వారు, పార్టీలో, ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తున్న వారు వైసిపి నేతలతో భాయి.. భాయి అంటూ కలిసిపోయి విందులు, వినోదాల్లో సైతం పాల్గొంటూ టిడిపికి ద్రోహం చేస్తున్నారని తమ్ముళ్ళు ఆరోపిస్తున్నారు. ఇదే సమాచారాన్ని ప్రభుత్వ నిఘా విభాగం, టిడిపి నిఘా విభాగం తమ ఉన్నతాధికారులకు, తమ అధిష్టానం అధినేతల దృష్టికి తీసుకోవేల్లినట్టు సమాచారం. టిడిపిలో కొందరు నేతలు.. వైసిపితో.. వైసిపి నేతలతో పోరాటం చేస్తూ ఉంటె... అధికారంలో పై స్థాయిలో ఉన్న టిడిపి నేతలు మాత్రం వైసిపి నేతలతో సెటిల్మెంట్ బిజినెస్సులు చేసుకోవడం బిజీ బిజీగా ఉన్నారని తమ్ముళ్ళు ఆరోపిస్తున్నారు. ఇందుకు ఉదాహరణంగా కర్నూల్, నంద్యాల ఉమ్మడి జిల్లాలో జరిగిన కొన్ని సంఘటనలను తెలుగు తమ్ముళ్ళు ఆధారాలతో సహా టిడిపి అధిష్టానం దృష్టికి తీసుకోవెల్లి చూపించారని సమాచారం. కర్నూల్, నంద్యాల ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సమాచారం మేరకు అసలు ఆ రెండు జిల్లాల్లో ఏం జరుగుతుందో? తెలుసుకోవాలని కొన్ని బృందాలను రహస్య విచారణకు పంపించి పూర్తీ సమాచారాన్ని తెప్పించుకున్నట్టు తెలిసింది. టిడిపిలోకి కొత్తగా వచ్చిన వారు టిడిపి బలోపేతానికి కృషి చేస్తూ, అటు ప్రజలకు, ఇటు రైతులకు, మరో వైపు రైతులకు సేవలు అందిస్తుంటే.. వాస్తావానికి తమ పార్టిలో సీనియర్స్ అని, పెద్దలని నమ్ముకున్న వారికీ పదవులు కట్టబెడితే ఇలా..? చేస్తున్నారని తెలిసి టిడిపి అధిష్టానం సైతం, పార్టీ సీనియర్స్ చేస్తున్న నిర్వాకాలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారంట? ఇలాగైతే.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం మాట పక్కన పెట్టి.. అసలు పోటికి సిద్దంగా ఉన్న తమ్ముళు ఎవరు? అన్న విషయంలో సైతం అరా తీసినట్టు సమాచారం. మరో వైపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాంకే వాస్తే అన్నట్టు పోటీ చేద్దాం? అని ఓ సీనియర్ టిడిపి నేత వ్యాఖ్యానించిన విషయం కుడా టిడిపి అధిష్టానం సీరియస్ గా తీసుకునట్టు తెలిసింది. దీంతో,,, కర్నూల్ ఉమ్మడి జిల్లాలో టిడిపిని పూర్తీ స్థాయిలో ప్రక్షాళన చెయ్యాలని.., అధిష్టానం నిర?యం తీసుకునే అవకాశం ఉందని పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నామినేటెడ్ పదవుల్లో కొందరికి న్యాయం చేసిన అధిష్టానం.. త్వరలో పార్టికి అన్యాయం చేసిన వారిని పక్కన పట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈనేపద్యంలో గత ఎన్నికల్లా టిడిపి విజయానికి, టిడిపి బలోపేతానికి కృషి చేసిన వారిని గుర్తించి, వారికి సముచిత స్థానం ఇవ్వనున్నట్టు తెలిసింది. కర్నూల్ ఉమ్మడి జిల్లాలలో టిడిపిని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చెయ్యడంతో పాటు అటు ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్న వారిని ఇప్పటే టిడిపి అధిష్టానం గుర్తించినట్టు ఆ పార్టిలోని సీనియర్స్ చర్చించుకోవడం విశేషం.

దీంతో త్వరలో కర్నూల్, నంద్యాల ఉమ్మడి జిల్లాల్లో టిడిపి కొత్త నాయకత్వానికి పార్టి పగ్గాలు ఇచ్చే అవకాశాలను తీవ్రంగా పరిశిలిస్తునట్టు సమాచారం. కర్నూల్ ఉమ్మడి జిల్లాల్లో కొత్త నాయకత్వం మార్పు విషయంలో రెడ్డి, మైనారిటీ, బలిజ, సామాజిక వర్గాలను పరిగణలోకి తీసుకునే అవకశం ఉన్నట్టు తెలిసింది. ఐతే, కర్నూల్ ఉమ్మడి జిల్లాల్లో పార్టి జిల్లా నాయకత్వం కోసం కొన్ని పేర్లు సైతం సామాజిక మాధ్యమాల్లో హాల్ చల్ చేస్తున్నాయి. నంద్యాల, కర్నూల్ జిల్లాలో టిడిపి జిల్లాల అధ్యక్షుల మార్పు జరిగితే.. మైనారిటీ సామాజిక వర్గం నుంచి భరత్ అగ్రోస్ అధినేత, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వాహిద్ హుసేన్, నంద్యాల టిడిపి పార్లమెంట్ కార్యదర్శి ఫిరోజ్, రెడ్డి సామాజిక వర్గం నుంచి ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, బలిజ సామాజిక వర్గం నుంచి ప్రముఖ న్యాయవాదులు గోపిశెట్టి నరసింహ రావు, వెదుర్ల రామచంద్రరావు పేర్లు టిడిపి అధిష్టానం పరిశీలనలో ఉన్నట్టు తెలిసింది. ఈనెల చివర్లో కడప జిల్లా కేంద్రంలో జరిగే మహానాడు వేదికగా కొత్త నాయకత్వాలను టిడిపి అధిష్టానం ప్రకటించే అవకాశం ఉందని టిడిపి పార్టి వర్గాలను నుంచి అందుతున్న సమాచారం.

## కంచ ఏర్పాటు చేసి భక్తులకు భద్రత కల్పించాలి



(శ్రీశైలం. మే 18 . (పల్లె వెలుగు ):వన్య మృగాల నుండి భక్తులను కాపాడండి,శ్రీశైలం పుణ్యక్షేత్రం చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని వచ్చే భక్తులకు భద్రత కల్పించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను టియూసిఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం కోరారు.శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ స్థానిక టియూసిఐ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ భక్తులు తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్ర మరియు వివిధ దేశాల నుండి లక్షల మంది శ్రీశైల పుణ్యక్షేత్రానికి స్వామి అమ్మవార్ల దర్శనానికి వందల వేల కిలోమీటర్ల నుండి వాహనాల ద్వారా బస్సులో వస్తుంటారని అయితే శ్రీశైలం దట్టమైన నల్లమల అడవుల్లో ఉండడం వలన పెద్ద పులులు చిరుత పులులు శ్రీశైలంలోకి వస్తున్నాయని. పట్టపగలే కొన్ని ప్రాంతాలలోకి వన్య మృగాలు వస్తున్నాయి భక్తులు సేద తీసుకుంటే పార్కులలోకి చిన్న చిన్న దేవాలయాల్లోకి పెద్దపులులు చింతపులు ఎలుగుబండ్లు వస్తున్నాయని. ఆదివారం ఉదయం మల్లమ్మ కన్నీరు దగ్గర పెద్దపులి కనిపించడం చర్చనీయా అంశమైంది.అభివృద్ధి పనులు చేస్తుండగా జెసిపి డ్రైవర్ కు పెద్దపులి రావడంతో భయభ్రాంతులకు గురి అయ్యాడని అక్కడ పనిచేసే కూలీలు పరుగులు తీశారు.నిరంతరం ఊరు బయట తోటల్లో తోటమాలి కార్మికులు పనులు నిత్యం పార్కులో అభివృద్ధి కోసం పనిచేస్తుంటారని అదేవిధంగా చుట్టూ చెంచు గుడిసెలు సత్రాలు అడవికి దగ్గరగా ఉన్నాయని చుట్టూ రింగ్ రోడ్డు అడవికి ఆనుకొని ఉంది.నిరంతరం యాత్రికులు తిరుగుతుంటారని. స్థానిక ప్రజల భక్తుల ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీశైలం చుట్టూ పెద్ద కంచె ఏర్పాటు చేయాలని. కోరుతూ అదేవిధంగా సుండిపెంట గ్రామంలో స్థానిక ప్రజలు పెద్ద పులులు చిరుత పులులు వెలుగుబంట్లు భయంతో బ్రతుకుతున్నారని ఈ గ్రామానికి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని. అట్లా చేయడం వలన జంతువులు ప్రజలు సంచరించోటికి రాకుండా నియంత్రించే అవకాశం ఉంటుంది అందుకు తగిన జాగ్రత్తలు దేవస్థానం ఈవో ఫారెస్ట్ ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి అడివిశాఖ మంత్రి దృష్టికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి యాత్రికులకు స్థానిక ప్రజలకు ప్రాణాలు కాపాడుటకు చుట్టు కంచెను ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని కోరడమైనది. టియూసిఐ వై శీను పి మల్లికార్జున. కే వెంకటేశం. నాగూర్ వలి. శిక్షావలి. అప్పలకొండ.గోపాల్ వి. రవి. తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్..!



నంద్యాల రూరల్, మే 18 పల్లె వెలుగు తెలుగు రాష్ట్రాల్లో ఎగ్జిబిటర్ల కీలక నిర్ణయం.. జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయం.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో సమావేశమైన తెలంగాణ, ఆంధ్రా ఎగ్జిబిటర్లు.. హాజరైన నిర్మాతలు దిల్ రాజు, సురేష్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్లు.. అద్దె ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శించలేమని తేల్చిచెప్పిన ఎగ్జిబిటర్లు.. పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని నిర్మాతలకు లేఖ రాయాలని ఎగ్జిబిటర్ల తీర్మానం..

## తెలంగాణలో మద్యం ధరలు పెంపు..!



నంద్యాల రూరల్, మే 18 పల్లె వెలుగు: మద్యం ధరలు పెంచుతున్నట్లు దుకాణాలకు సర్క్యులర్లు పంపిన ఎక్సైజ్ శాఖ.. పలు బ్రాండ్లపై ఫుల్ బాటిల్‌పై రూ.40 పెంచుతున్నట్లు సమాచారం..

## డోన్ ప్లై ఓవర్ బ్రిడ్జిపై స్పీడ్ బ్రేకర్లు వేయించి యాక్సిడెంట్లలో మరణాలను నివారించండి



డోన్. మే 18 . పల్లె వెలుగు):ఆదివారం రోజు డోన్ స్థానిక ముక్తేశ్వరాలయంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ప్రమాదవశాత్తు సైకిల్ మోటార్ పై నుండి కింద పడి డోన్ పట్టణానికి చెందిన చిగరమైన పేట నివాసి హరిజన మణిధర్ కుమారుడు హరిజన జానీ శనివారం రోజు రాత్రి వర్షం పడినప్పుడు పిడుగుపాటుకు శబ్దానికి మోటార్ సైకిల్ పై డ్రైవింగ్ చేస్తున్న జానీ డివెండర్ కి తగిలి చనిపోవడం జరిగినది. హెల్మెట్ ధరించి ఉంటే జానీ బ్రతికి ఉండేవాడు హెల్మెట్ పెట్టుకొని వారిపై రోడ్ అండ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు మిగతా ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకోవడం లేదు.మోటార్ సైకిల్ పై ప్రయాణించే వ్యక్తితో పాటు వెనుకన కూర్చునే వారు కూడా హెల్మెట్ ధరించాలి.కుటుంబ సభ్యులు కానీ స్నేహితులు కానీ భార్య కానీ తమ్ముడు కానీ అన్న కానీ చెల్లెలు కానీ ఎవరైనా సైకిల్ మోటార్ పై కూర్చున్నప్పుడు సైకిల్ మోటార్ తోలే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలి అలా ధరించని వారిపై సంబంధిత అధికారులు వాహనదారులపై శిక్షలకు కూడా గురిచేయాలని అలా చేస్తే ప్రమాదాలను నివారించే వారు అవుతారని ప్రమాదం జరిగిన తర్వాత చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఏ విధంగా సహాయం చేసిన చనిపోయిన వ్యక్తిని తిరిగి తీసుకురాలేమని ప్రభుత్వాధికారులు హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠినంగా శిక్షించాలని అలా శిక్షించగలిగితే ప్రమాదాలను నివారించి కుటుంబానికి న్యాయం చేకూర్చే వారు అవుతారని గత కొద్ది రోజుల క్రితం హరిజన మణిధర్ అనారోగ్యంతో మరణించడం జరిగినది.మరణించిన కుటుంబంలో తిరిగి తన కొడుకు హరిజన జానీ మరణించడం ఆ తల్లికి ఎంతో దుఃఖమని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆక్సిడెంట్ కు గురై చనిపోయిన హరిజన జానీ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని భవిష్యత్తులో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసే వాహనదారులపై ఉక్కు పిడికిలి బిగించి ఎంతటి వారినైనా శిక్షించాలని నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ వినియోగదారుల సంఘ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వినియోగదారుల రక్షణ సంఘం కన్వీనర్ కాల్వ ఓం నారాయణ డోన్ మండల వినియోగదారుల రక్షణ సంఘం కన్వీనర్ ధర్మవరం విజయుడు బేతంచెర్ల మండలం వినియోగదారుల రక్షణ సంఘం కన్వీనర్ రవికుమార్ రాక్ స్టార్ ప్యాపిలి మండలం వినియోగదారుల రక్షణ సంఘం కన్వీనర్ ఊటకొండ చిన్న మద్దయ్య డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం కన్వీనర్ జయ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుప్పంలో గ్రీవెన్స్ డే రద్దు

చిత్తూరు జిల్లా బ్యూరో, కుప్పం, ( పల్లె వెలుగు మే 18 : కుప్పం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు చేస్తున్నట్లు కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన సందరరేగా గ్రీవెన్స్ డే రద్దు చేస్తున్నట్లు తెలిపారు. మే 26వ తేదీ సోమవారం యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ డే అర్జీలు స్వీకరిస్తామన్నారు. కుప్పం పట్టణంలోని ప్రజలు సహకరించాలని కోరారు.



## దైవందిన్నె గ్రామంలో శ్రీశ్రీశ్రీ కనకదాసుల వారి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవంలో

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు





### బుట్టా శివ నీలకంఠ

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 18 ఎమ్మిగనూరు మండలానికి చెందిన దైవందిన్నె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కనకదాసుల వారి దేవాలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం 18 మే 2025న ఘనంగా జరిగింది. ఈ పుణ్యక్షేత్రంలో జరిగిన పవిత్ర కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వాతావరణం భక్తిమయంగా మారింది. భక్తులతో కళకళలాడిన ఆలయ పరిసరాల్లో శ్రద్ధా భక్తులతో నేతలు కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దైవందిన్నె నాయకులు జానకిరామి రెడ్డి,ఈరన్న,నరసింహులు,సోములు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు యం.కె. శివ, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కరే రాము, పట్టణ కార్యదర్శులు గురువయ్య మాభాష, వెంకటాపురం రాజు, మహబూబ్ బేగ్, ప్రభాకర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు



# రూ.450 కోట్లతో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం

### -కేంద్ర ప్రభుత్వం నుంచి లభించిన పరిపాలన ఆమోదం
### -ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



ఏలూరు. మే 18 . పల్లె వెలుగు ):ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేవలం ఒక్క ఉంగుటూరు నియోజకవర్గంలోనే నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పరిపాలన ఆమోదం లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఉంగుటూరు, చేబ్రోలు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్న ప్రదేశాలను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందరరేగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం పర్యవేక్షించడం వల్ల రాష్ట్రంలోనే మొదటి సారి ఉంగుటూరు నియోజకవర్గంలో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీ తెలిపారు. భీమడోలు, కైకరం, చేబ్రోలు, ఉంగుటూరు వద్ద రూ. 450 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ఓబిల నిర్మాణం ఆరేడు నెలల్లో ప్రారంభమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. వీటి నిర్మాణం వల్ల రైల్వే ట్రాక్ ల వద్ద గంటల తరబడి నిరీక్షించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. రానున్న నాలుగేళ్లలో మిగిలిన రైల్వే సమస్యల పరిష్కారానికి తన వంతు క ృషి చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. రైల్వే సమస్యలు పరిష్కరించాలని అడిగిన వెంటనే సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష?వ్ కు ఎంపీ క ృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివ ృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరుకు శక్తి వంచన లేకుండా క ృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ధర్మరాజు , టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివ ృద్ధి పనులపై నిరంతరం చర్చిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం అభివ ృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇతరత్రా అభివ ృద్ధి పనులను ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో క ృషి చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎంపీ మహేష్ కుమార్ పనిచేస్తున్నారని తెలిపారు.

# బద్వేలులో జరగబోతున్న సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి.









### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య

బద్వేల్ మే 18 పల్లె వెలుగు : జిల్లా సమగ్ర అభివ ృద్ధి సాధన లక్ష్యంగా పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసిల పోరాటాలకు వేదికగా బద్వేలులో జరగబోతున్న సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయమని జి ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వి వీరశేఖర్, గౌరవాధ్యక్షులుగా జి అబ్దుల్ ఖాదర్, ప్రధాన కార్యదర్శిగా పి మస్తాన్, కోశాధికారిగా పి బాలు పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై,జిల్లా సమగ్ర అభివ ృద్ధి సాధన లక్ష్యంగా జులై 21 నుండి 23 వరకు బద్వేల్ లో జరగనున్న సిపిఐ 25వ జిల్లా మహాసభల ఇప్పటికే ప్రధానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆదివారం స్థానిక ఎన్జీవో హోం లో వి వీరశేఖర్ అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిరభేంచి 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత జయంతి ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నది. నాటి నుండి నేటి వరకూ దేశ సమైక్యత, సమగ్రత కోసం సమరశీల పోరాటాం చేస్తూనే ఉన్నది. దేశ స్వాతంత్ర్యం కోసం మీరట్, పెషావర్ కుట్రకేసులు, నిరరేదాలను, నేషేదాలను, అరెస్టులు, జైళు, తుపాకీ తూటాలను, ఉరికంభాలను లెక్కచేయకుండా జనంలో పోరాటం, జైళులో పోరాటం చేసి రవి అస్తమించని సామ్రాజ్యవాద బ్రిటీష్ పాలకులనుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్రభాగాన నిలిచింది. భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం తెలంగాణా సాయుధపోరాటం, పున్నఃప్రవాయిలార్, తెబాగా ఉద్యమం చేపట్టి పేదలకు భూమి పంపిణీ చేయడంలో ఎందరో వీరుల ప్రాణత్యాగాలు అజరామరమైనది. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, భూ సంస్కరణ చట్టం సాధించింది. కార్మికుల పనిగంటలు, కనీసవేతన చట్టం, జాతీయ గ్రామీణ ఊపాధి హామీ చట్టం, సమాచార హక్కుచట్టం, విద్యాహక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించింది. విద్యారంగ సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై, దళిత, గిరిజన, మహిళలు, మైనారిటీల సమస్యలపై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకోసం, వ్యవసాయరంగ పరిరక్షణ కోసం, ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం, సమగ్రాభివ ృద్ధి సాధన కోసం పోరు సాగిస్తున్నది.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్.డి.ఏ 2014 ఎన్నికల్లో నల్లధనం వెలికితీత, పన్నుల భారం తగ్గింపు, ధరల నియంత్రణ, ప్రతి అకౌంట్లో లక్షల డబ్బు జమ, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల కల్పన వంటి వాగ్దానాల అమలులో వైఫల్యాన్ని ఎండగడుతున్నది. సంపద స ృష్టిలో బాగస్వామ్మమవుతున్న కార్మికులు, కర్షకులను దోపిడీ చేసే చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నది. ప్రజలు, ప్రజా సమస్యలు పూర్తిగా పక్కకు నెట్టి తినే తిండిపైన, కట్టుకునే బట్టపైన ఆంక్షలు విదించి, కులంపేరుతో, మతం పేరుతో, బావం పేరుతో, భాషపేరుతో, దేవుని పేరుతో, దేశభక్తి పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందాలని కుట్రలను తిప్పికొడుతున్నది. సిఏఏ, ఎన్ఆర్సి, ఎన్పిఆర్, వక్స్ చట్ట సవరణ, బ్రాడ్కాస్టింగ్సె నియంత్రణ పేరుతో, దళితులపై, మహిళలపై, మైనారిటీలపై సంఘపరివార్ సాగిస్తున్న నరమేధానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యంచేసి ఉద్యమిస్తున్నది. ఫెడరల్ సూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలకు ఉన్న హక్కులను కాలరాస్తూ, స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ స్వార్థానికి దుర్వినియోగం చేస్తున్న ఫాసిస్టు, నిరంఖుశ పాలనపై సమైక్యపోరు సాగిస్తున్నది. విభజన హామీలయిన రాష్ట్రానికి ప్రత్యేక హెరీదా, వెనకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, జాతీయ హెరీదా కలిగిన పోలవరం పూర్తికి నిధులు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, ఆర్థిక లోటు భర్తీ, విద్యా, వైద్య సంస్థల సాధనకై దశలవారి పోరాటాలను సాగిస్తున్నది. భచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులకు భిన్నంగా మిగులు జలాలను కూడా పంపిణీ చేస్తూ బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్ వెనకబడిన రాయలసీమకు వ్యతిరేకంగా చేసిన మరణశాసనాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడం, క ృషా? జలాలపై పునఃసమీక్ష పేరుతో బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్కు బాధ్యతలు కట్టబెట్టి సీమను శాశ్వతంగా ఎడారి చేసే చర్యలకు వ్యతిరేకిస్తూ ఆందోళన సాగిస్తున్నది. ఉగ్రవాదంపై పోరాటం పేరుతో దేశంలో ఉన్న ప్రతిపక్షాలపై, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలపై సంఘ్ చేస్తున్న సామాజిక మాధ్యమాల దాడులను ఖండిస్తున్నది.గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో పాలించే పాలకులెవరైనా కేంద్రంలో బిజెపితో అంటకాగుతూ రాష్ట్ర అభివ ృద్ధికి అవసరమయిన నిధులు రాబట్టకుండా, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చట్టాల రూపకల్పనలో బేషరతుగా మద్దతు తెలపడాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్నది. ప్రజలను పట్టి పీడిస్తున్న ల్యాండ్, స్యాండ్, మైన్, వైన్ పాలసీలను సమూలంగా మార్పులు చేసి ప్రజలు ఆర్థికంగా చితికిపోకుండా కాపాడాలని డిమాండ్ చేస్తున్నది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ బకాయిలు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ కొనసాగించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటాలు చేస్తున్నది. అతివ ృష్టి. ఆనావ ృష్టితో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతను ఆదుకోవాలని, రాయతీలను పునరుద్ధరించి వ్యవసాయరంగాన్ని పరిరక్షించాలని ఉద్యమిస్తున్నది. కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలయిన సూపర్ సిక్స్ అమలు చేయాలని పోరాటం చేస్తున్నది. రాష్ట్ర విభజన సందరరేగా ఏర్పాటయిన శివారమక్రిష?య్య కమిటీ సిఫారసులు పరిగణలోకి తీసుకుని అభివ ృద్ధిని వికేంద్రీకరించాలని అన్ని విదాలా దగాపడ్డ, వెనకబడ్డ రాయలసీమలో తెలంగాణా తరహా ఉద్యమం తలెత్తకుండా చేసేందుకు రాయలసీమలో సంస్థల ఏర్పాటులో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. నిత్య కరువులతో తల్లడిల్లుతున్న సీమ గొంతు తడిపేందుకు పెండింగ్లో ఉన్న గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, రాజోలి, వెలిగొండ, జిల్లాలో గండికోట, వామికొండ, సర్వరావయసాగర్, పైడిపాలెం, చిత్రావతి, మైలవరం, బ్రహ్మం సాగర్, ఎస్.ఆర్ 1,2 బుగ్గవంక ప్రాజక్టులు పూర్తి చేసి పంటకాల్వల నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిదులు, నికర జలాలు కేటాయించాలని దశలవారిగా ఉద్యమిస్తున్నది.సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాలు ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వంద సంవత్సరాలకు సరిపడు ముడిసరుకు అందుబాటులో ఉన్నదని నివేధికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా 1లక్ష మందికి ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఏపిఐఐసి పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు కల్పించిన దాఖలాలు కన్పించడం లేదు. జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగానడిచిన చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, పేపర్ మిల్ సహకార రంగాలను ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే మూతవేయించాయి. నూతన సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రవేటురంగంలో ఉన్న స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులు అనేకం మూతపడ్డాయి తిరిగి జిల్లాలో పారిశ్రామిక అభివ ృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నది.కడప - బెంగులూరు రైల్వే మార్గం పనులు, కడప నగర సుందరీకరణ, బుగ్గవంక బ్యూటిఫికేషన్ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. గండికోట, బ్రహ్మం సాగర్, సిద్దవటం, ఒంటిమిట్ట టూరిజం కారిడార్ పనులు అమలుకు నోచుకోవడం లేదు. రిమ్స్ దగ్గర ఐటి పార్క్, మైలవరం వద్ద అపెరల్ ఫార్క్ ఊసే లేదు. జెయంజె వద్ద మహిళా డైరీ అటకెక్కించబడింది. యూనివర్సిటీ అభివ ృద్ధికి, సి.పి బ్రౌన్ లైబ్రరీకి నిధుల కేటాయింపులో తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో లేదు. జిల్లాలో రోడ్లన్నీ ధ్వంసమై రాక, పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కడప తిరుపతి హైవే పనులు, క ృష?పట?ం ఓబులవారిపల్లె మధ్య రైల్వే కనెక్టివిటీ ఊసే లేదు. అర్ధాంతరంగా ఆగిపోయిన పనులు పూర్తి చేయాలని పోరాటాలు చేస్తున్నది అన్నారు.సమావేశంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, సంఘమిత్ర చైర్మన్ సోద్దల పెంచలయ్య, కడప బద్వేలు సిపిఐ పట్టణ కార్యదర్శులు వెంకట శివ. పి. బాలు.పి.చంద్రశేఖర్ యాదవ్. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు పిచ్చయ్య, గురుమూర్తి. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, పి చంద్రశేఖర్. పి. సుబ్బరాయుడు జి. వలరాజు. ఎమ్.వి. సుబ్బారెడ్డి. జి వేణుగోపాల్. కే.సి. బాదుల్లా. విజయలక్ష్మి. శ్రీరాములు.సి. సుబ్రమణ్యం. వెంకట్రాముడు. శివరాం. నాయకులు మస్తాన్. రవికుమార్ పడిగే వెంకటరమణ పి.వి రమణ ఇమ్మానియేల్ రవికుమార్. జాకోబ్ ,పెంచలయ్య విజయమ్మ పొంగూరు నాగరాజు రామసుబ్బారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# నీటి కుంటలో పడి చిన్నారులు మృతి







చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) మే 18 : కుప్పం మండలంలో దేవరాజపురం పంచాయతీలో ఆదివారం సాయంత్రం ముగ్గురు చిన్నారులు ఆటలు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మ ృతి చెందారు. మ ృతి చెందిన చిన్నారులు గౌతమి(7), శాలిని(6), అశ్విన్(7) గా దేవరాజపురం గ్రామస్తులు గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చిన్నారుల మ ృతదేహాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# భగవద్గీతను చదవడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి



కొత్తపల్లి పల్లె వెలుగు ప్రతి ఒక్కరు తప్పకుండా భగవద్గీతను చదవడం అలవర్చుకోవాలని త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక చింతలపల్లి, ఆత్మకూరు కమిటీల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మునిదాసులు పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని జీ.వీరాపురం, గువ్వలకుంట్ల గ్రామాలలో త్రైతసిద్ధాంత భగవద్గీత జ్ఞానగ్రంథాల ప్రచారం నిర్వహించారు. భగవద్గీతను పటించడం ద్వారా మనషులలో పరివర్తన జరుగుతుందన్నారు. సమాజంలో మంచి, చేడులు తెలుసుకోవచ్చునన్నారు. భక్తిమార్గంలో నడిచేందుకు ఎంతగానో భగవద్గీత తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుమారాచారి, సంజీవ, పార్థసారథి, చక్రపాణి, నాగమద్దిలేటి, భాస్కర్, పవన్, వరలక్ష్మీ, రాణెమ్మ, రవణమ్మ, అపర?, నాగలచ్చమ్మ, రూపాశ్రీలు పాల్గొన్నారు.



# డా. లీలా మనోహర్ డా. లలిత నిశ్చితార్థ వేడుకకు ముగతి సర్పంచ్ వీరుపాక్షి రెడ్డి





నందవరం పల్లె వెలుగు మే 18 హైదరాబాద్లోని వాసెల్లా మెడోస్లో ఇటీవల ఘనంగా నిర్వహించిన నిశ్చితార్థ వేడుకలో ముగతి గ్రామ సర్పంచ్ వీరుపాక్షి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మిత్రుడు నారాయణ (భార్య వెధవతి) కుమారుడు డా. లీలా మనోహర్ కి, ఏపీ ఎస్.ఆర్.టి.సి. ఎండి శ్రీ ద్వారకా తిరుమలరావు (భార్య శ్రీమతి లలితదేవి) దంపతుల కుమార్తె డా. లలిత తో నిశ్చితార్థం శుభంగా జరిగింది. ఈ సందరరేగా వీరుపాక్షి రెడ్డి , త్వరలో వివాహబంధంతో ఒక్కటి కాబోయే నూతన దంపతులకు హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, ఈ వేడుకలో ఆయన మిత్రబ ృందం సహా పలువురు సన్నిహితులు పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు.

# మే 21న ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి








## -ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక

కర్నూలు . మే 18 . పల్లె వెలుగు ):రాష్ట్రములోని పాఠశాలల పునర్వ్యజన , క్రమబద్ధీకరణ చేయుటకు ప్రభుత్వం 19,20 మరియు 21ఉత్తర్వులను విడుదల చేసిందని ఈ ఉత్తర్వులు కొత్త ప్రయోగాలుగా, అసంబద్ధంగా ఉన్నాయని ఈ అసంబద్ధాలని తొలగించాలని ప్రభుత్వానికి నోటీసులు అందజేయడం జరిగిందని ఆ మేరకు మే 21 న ఉమ్మడి జిల్లా కేంద్రంలో, 23న అమరావతిలోని విద్యా భవన్ ముట్టడి కార్యక్రమాలను ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పక్షాన చేపడుతున్నట్లు తెలిపారు.ప్రస్తుత ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర?యాలకు వ్యతిరేకంగా ఈ నెల 21 ఉమ్మడి కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కర్నూల్ డిఇఓ కార్యాలయం ని ముట్టడి ని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐక్య వేదిక నాయకులు కోరారు.స్థానిక ఎస్టియూ భవన్ నందు జరిగిన సన్నాహక సమావేశంలో ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు జిఓ 117 పూర్తిగా రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలో వచ్చాక బడులను విచిన్నం చేసి 9 రకాల పాఠశాలల తో ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో అన్ని సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన హేతుబద్దీకరణ, పునర్విభజన జీవోలు 19, 20, 21 లలో అసంబద్ధ విధానాలు ప్రధానంగా తెలుగు మీడియం , మైనర్ మీడియం లను పూర్తిగా విస్మరించడం, సబ్జెక్ట్ టీచర్లను ప్రాథమిక పాఠశాలలకు పంపడం, కొత్త ఉన్నత పాఠశాలలకు హెడ్మాస్టర్ , వ్యాయమోపాధ్యాయులను కేటాయించకపోవడం , ఫౌండేషన్ స్కూల్ లలో 1:30 రేషియో అమలు చేయడం , నిర్దిష్టమైన పూర్వ ప్రాథమిక విద్యా రూపకల్పన లేకపోవడం తదితర అసంబద్ధ విధానాలతో గందరగోళంగా ఉన్నాయని, ఈ విధానాలపై అన్ని ఉపాధ్యాయ సంఘాలు మొదటి నుండి వ్యతిరేకిస్తూ వస్తున్నట్లు తెల్పారు.ఈ అసంబద్ధ విధానాలను ప్రభుత్వం తొలగించాలని రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఏర్పడిందని, మే 21 న ఉమ్మడి జిల్లా కేంద్రం, మే 23న రాష్ట్రంలో ఆందోళనా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలలను తీసుకొస్తే ప్రస్తుత ప్రభుత్వం 9 రకాల పాఠశాలలను ప్రవేశ పెట్టడం సరైన విధానం కాదని వారు పేర్కొన్నారు. బదిలీలలో పదన్నుతుల్లో ఉన్నటువంటి అసబంధమైన విషయాలను తొలగించిన తర్వాతనే బదిలీల పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు , అపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ , పి అర్ టి యు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కరుణానిధి మూర్తి భాగస్వామ్య సంఘాల నాయకులు పక్షాన రవికుమార్ ,నవీన్ పాటి, పక్షాన గోకారి ,జనార్ధన్,పక్షాన ఇస్మాయిల్, మరియానందం ,పక్షాన రంగన్న ,పక్షాన ధనుంజయ, రవి ప్రకాష్, క్రిషా? రెడ్డి పక్షాన నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, సేవా లాల్ నాయక్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాబ్ చైర్మన్ పదవితో గన్ని వీరాంజనేయులుకు సముచిత స్థానం





**-ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**
**-గన్ని వీరాంజనేయులును స్వయంగా కలిసి అభినందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

భీమడోలు. మే 18 . పల్లె వెలుగు ):ఆప్కాబ్ చైర్మన్ గా నియమించడం ద్వారా తెలుగుదేశం పార్టీ అధిష్టానం గన్ని వీరాంజనేయులుకు సముచిత స్థానం కల్పించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా భీమడోలులోని నివాస గ ృహంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులును ఆదివారం స్వయంగా కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ పొత్తు ధర్మాన్ని పాటిస్తూ తన సీటును గన్ని వీరాంజనేయులు త్యాగం చేశారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో తనతో పాటు పార్లమెంటు పరిధిలోని ఏడుగురు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థుల విజయంలో గని వీరాంజనేయులు కీలక పాత్ర పోషించారని ఎంపీ తెలిపారు. ఆప్కాబ్ చైర్మన్ పదవి ద్వారా గన్ని వీరాంజనేయులు పార్టీకి చేసిన సేవలకు తగిన గుర్తింపు లభించిందని ఎంపీ పేర్కొన్నారు. అనంతరం గన్ని వీరాంజనేయులుకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించి ఎంపీ అభినందించారు.





# ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల హక్కులకు భంగం కలిగిస్తే సహించం

## స్టడీ లీవ్ ఉపాధ్యాయుల పోస్ట్ లను ఖాళీలుగా చూపరాదు
## కెవిపిఎస్.ర.సం నేతలు
## ప్రభుత్వానికి హెచ్చరిక,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 18 విద్యాశాఖలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల ఉన్నత చదువుల కోసం ఇచ్చిన ఉత్తర్వుల హక్కులకు భంగం కలిగిస్తే సహించబోమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (%ఖవూూ% )జిల్లా అధ్యక్షులు యస్. దేవసహాయం,దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కేవీపీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో... కె.వి.పి.యస్ జిల్లా అధ్యక్షుడు యస్.దేవసహయం మాట్లాడుతూ... 30-08-1977 ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం ఉన్నత చదువుల నిమిత్తం రెండు సంవత్సరాలు స్టడీ లీవ్ లో ఉండి చదువుకునే అవకాశంను 1977 లో నుండి కల్పించబడుతుంది. కానీ ఈ కూటమి ప్రభుత్వం 342 జీవో కు విరుద్ధంగా వ్యవహరించడం అనేది ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు అనాది నుండి ఉన్న హక్కులకు భంగం కలిగించడమే అవుతుందని పేర్కొన్నారు.

స్టడీ లీవ్ లో ప్రభుత్వ నిబంధనల మేరకే తమకున్న అవకాశాన్ని ఉపయోగించు కుంటున్నారే తప్పా! నిబంధనలను ఉల్లంఘించి చేయడం లేదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. 1977 నుంచి ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులు 342 జీవో ప్రకారం స్టడీ లీవ్ ఉపయోగించుకుంటూ ఉన్నత చదువులు అభ్యసిస్తుంటే ఎప్పుడు అడ్డురాని అసంబద్ధ నిబంధనలను ఈ సంవత్సరం జరిగే బదిలీలల్లో చూపిస్తూ ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులను ఉన్నత విద్యకు దూరం చేయాలనే విద్యాశాఖ తీరును ఖండిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో దళిత రచయితల సంఘం(దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్ మాట్లాడతు సెలవులో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు ఏటువంటి సమాచారం ఇవ్వకుండా త్వరలో జరిగే బదిలీల్లో స్టడీలీవ్ లో ఉన్న ఉపాధ్యాయుల స్థానాలను ఖాళీలుగా చూపించడం దారుణమని, ఎనిమిది సంవత్సరాలు మారుమూల ప్రాంతాల్లో పనిచేసి వచ్చిన ఉపాధ్యాయుల పోస్ట్ లను ఇప్పుడు బదిలీల్లో ఖాళీలుగా చూపించి స్టడీ లీవ్ పూర్తి అయిన తర్వాత మళ్లీ దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందన్నారు.అలాగే స్టడీ లీవ్ పూర్తిచేసుకుని రెండు మూడు నెలల్లో జాయిన్ అయ్యే వారి పరిస్థితి ఏంటి? వీరు జాయిన్ అయ్యేలోపు బదిలీలు,డిఎస్సీ నియామకాలు పూర్తి అయితే జూనియర్స్ కన్నా దూర ప్రాంతాలకు వెల్లవలసి వస్తుంది. కాబట్టి ఈ సమస్యలను ద ృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం 342 జీవోకు భంగం కలగకుండా చూడాలని కోరారు.బదిలీల్లో స్టడీ లీవ్ లో ఉపాధ్యాయుల స్థానాలను వేకెంట్(ఖాళీ)చూపరాదని తెలిపారు..ప్రభుత్వం అలానే మొండిగా వ్యవహారిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యస్.సి, యస్.ఎస్టి ఉపాధ్యాయులతో పాటు అన్ని ఉపాధ్యాయ సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో బి.టి.ఎ. రాష్ట్ర కార్యదర్శి మాదన్న, ఉపాధ్యాయులు పరిమళ, బహుజన విద్యార్థి సంఘం నాయకులు పూలచింత వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# తీరనున్న ఉంగుటూరు నియోజకవర్గ ప్రజల చిరకాల కష్టాలు

ఏలూరుఉంగుటూరుచీఫ్ బ్యూరో మే 18 (పల్లె వెలుగు కూటమి ప్రభుత్వంలో శరవేగంగా అభివ ృద్ధి చెందుతున్న ఉంగుటూరు నియోజకవర్గం – కేంద్ర రైల్వే శాఖ మంత్రులు, అధికారులతో ఫలించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ చర్చలు – రూ.450 కోట్ల రూపాయలతో ఉంగుటూరు నియోజకవర్గంలో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం – రైల్వే గేట్ల వద్ద తీవ్ర ఇబ్బందులు పడుతున్న తన నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం చొరవ చూపి, ఒక్క ఉంగుటూరు నియోజకవర్గంలోనే రూ.450 కోట్ల రూపాయల బడ్జెట్ తో రైల్వే ఓవర్ బ్రిడ్జి లు మంజూరు అవటం కోసం క ృషి చేసిన ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు గారిని అభినందించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో ఆర్ఓబి లు మంజూరు అయిన ఉంగుటూరు రైల్వే గేట్, చేబ్రోలు రైల్వే గేట్ ప్రాంతాలను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఏపీ సి ఓ బి ఆప్కో చైర్మన్ గన్ని వీరాంజనేయులు సహా కూటమి నాయకులతో కలిసి పరిశీలించిన ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఈ సందరరేగా ఉంగుటూరు నియోజకవర్గ అభివ ృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో పలు దఫాలుగా చర్చించి రూ.450 కోట్ల రూపాయలతో ఆర్వోబీలు మంజూరయ్యేలా క ృషి చేసిన ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ కు సహకరించిన కూటమి ప్రభుత్వానికి ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలిపారు



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) వికేంద్రీకరణ

**ఈ సోమవారం (19-05-25) నిర్వహించే ప్రజాఫిర్యాదుల స్వీకరణ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం లో మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారు**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఐ.ఎ.ఎస్**



భీమవరంచీఫ్ బ్యూరో , మే 18 పల్లె వెలుగు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) 19.5.2025 సోమవారం జిల్లా స్థాయితో పాటు మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్., ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్ )" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారులి. అదే విధంగా అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇనార్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కూడా తెలియజేసారు.

# జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

## ఏలూరు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1800 233 1077



ఏలూరుచీఫ్ బ్యూరో, మే, 18 : పల్లె వెలుగు రానున్న మూడు రోజులపాటు కోస్తా జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లాలోని అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. ఏలూరు కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1800 233 1077 తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, గంటకి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా రెవిన్యూ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. . ప్రతి మండలం ప్రధాన కేంద్రంలో, డివిజన్ ప్రధాన కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది 24%ఇ%7 అందుబాటులో ఉండాలని తెలిపారు, పక ృతి వైపరీత్యాల వల్ల ఎలాంటి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండి ముందస్తుగానే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకురావాలన్నారు. కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

# ఈనెల 19న జిల్లాకు రానున్న ఇన్చారి మంత్రి నాదెండ్ల మనోహర్



ఏలూరుచీఫ్ బ్యూరో,మే18: పల్లె వెలుగు జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈనెల 19వ తేదీన ఉదయం 11 గంటలకు విజయవాడ నుండి బయలుదేరి మధ్యాహ్నం 12:30 కు ఉంగుటూరు చేరుకుంటారు. స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని మధ్యాహ్నం 2.00 గంటలకు ఉంగుటూరు నుండి బయలుదేరి మధ్యాహ్నం 2:30 కు ఏలూరు రెవిన్యూ గెస్ట్ హౌస్ కి చేరుకుంటారు. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్ గోదావరి సమావేశంలో నిర్వహించే జిల్లా అభివ ృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 5.00 గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్తారు

# అసంఘటిత రంగాల కార్మికులు ఈ-శ్రమ్ కార్డు చేయించుకోవాలి

## సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చిన్న రహమాన్



ప్యాపిలి, మే 18.( పల్లె వెలుగు ) : అసంఘటిత రంగాల కార్మికులకు కేంద్రం వివిధ పథకాలు అందజేస్తుందని సి ఐ టి యు మండల ప్రధాన కార్యదర్శి చిన్న రహమాన్ అన్నారు.సి ఐ టీ యు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40 లక్షలకు పైగా జనాభా ఉండగా కార్మికులు సుమారు 10 లక్షల వరకు ఉంటారని అంచనా అని, అందులో కర్నూల్ మరియు నంద్యాల జిల్లాల్లో ఇప్పటివరకు ఈ శ్రమ్ క్రింద 6.16 లక్షల మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని,వీరికి యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నంబరు( యూ ఐ ఎన్) వస్తుందని తెలిపారు. ఈ శ్రమ్ క్రింద నమోదు చేసుకున్నవారు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినా,ప్రమాదంలో మరణించినా రూ -2 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. నమోదు చేసుకోవడానికి కావలసినవి, ఈ కే వై సి కలిగిన ఆధార్ మరియు ఆధార్ తో అనుసంధానమైన మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరు నమోదు చేయగానే మొబైల్ కు (ఓ టి పి) వస్తుందని, ఓటీపీ సదుపాయం లేకపోతే బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్, ఐ రిస్, బ్యాంకు ఖాతా ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ వివరాలతో సమీపంలోని కస్టమర్ సర్వీస్ సెంటర్లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న తర్వాత( యూ ఐ ఎన్) కార్డు జారి చేస్తారు.16 నుంచి 59 సంవత్సరముల లోపు వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు తప్ప అందరూ అర్హులేనని,ఈ శ్రమ్ నమోదు చేసుకున్న వారు ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని కస్టమర్ సర్వీస్ సెంటర్ లో వివరాలు నమోదు చేసుకోవాలని, ఇలా నమోదు చేసుకున్న దరఖాస్తులు డి ఆర్ డి ఎ పీడీ కార్యాలయానికి వెళ్తాయని, అక్కడ నుంచి వివరాలన్నిటిపై విచారణ చేసి కలెక్టర్ అనుమతికి పంపుతారని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు భేష్. లక్ష్యానికి చేరువగా సేకరణ.





**2.70 లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యం కాగా ఇప్పటికే 2.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ**

**కొనుగోలు కేంద్రాలు ద్వారా నిరంతరాయంగా కొనుగోలు ప్రక్రియ**

**గోనె సంచులకు కొరత లేకుండా చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగం**

**ధాన్యం అందించిన రైతులకు 24 గంటలోపు చెల్లింపులు**

**మద్దతు ధర లభించడంతో అన్నదాతలు హర్షం.**

ఏలూరు,చీఫ్ బ్యూరో మే 17: (పల్లె వెలుగు ప్రస్తుత రబీ సీజన్లో 2.70 లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యం కాగా ఇప్పటికే 2.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ పూర్తి అయింది . మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అవసరానికి అనుగుణంగా నాణ్యమైన గోనే సంచులు సమకూర్చడం తో పాటు 24 గంటల్లోపు చెల్లింపులతో మద్దతు ధర లభించడంతో అన్నదాతల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది. ప్రస్తుత రభీ సీజన్ అన్నదాతకు అనుకూలంగా ఉండటంతో ధాన్యం దిగుబడులు సిరులు పండాయి. రైతులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తూ కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం సేకరిస్తోంది. జిల్లాలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా 62,50,968 గోనె సంచులను రబీ ధాన్యం కొనుగోలుకు అందుబాటులో ఉంచారు. లక్ష్యంలో మిగిలిన 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సరిపడా గోనె సంచులు రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచారు. అన్నదాతలకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించిన గంటల వ్యవధిలోనే సొమ్ము కూడా వారి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుంది. ఇప్పటివరకు 20,225 మంది రైతుల నుండి రూ 575 కోట్లు ధాన్యం కొనుగోలు చెయ్యగా, అందులో ఇంతవరకు రూ 485.62 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలో జమ అయ్యింది. అకాల వర్షాల వలన రైతులు ఎవరు అధైర్య పడవద్దని రైతులు యొక్క ధాన్యాన్ని ప్రభుత్వం వారు నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు అనుసరించి కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిందని జిల్లా యంత్రాంగం రైతులకు విజ్ఞప్తి చేసింది. . ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న వాటిని నివ ృత్తి చేసేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు:08812- 230448,7702003584, 7569562076 లకు కాల్ చేసి రైతులు వారి సమస్యలకు పరిష్కారం పొందవచ్చు. .

# కొవ్వొత్తులతో ఎయిడ్స్ పై ర్యాలీ “



కడపచీఫ్ బ్యూరోమే 18 పల్లె వెలుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగము ఆధ్వర్యములో కొవ్వొత్తులతో ఎయిడ్స్ పై ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ప్రారంభించగా, “మేము గుర్తుంచు కుంటాము, మేము మాట్లాడుతాము, మేము నడిపిస్తాము “ అనే నినాదముతో ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయము నుండి స్థానిక ఐ టి ఐ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ జాతీయ మరియు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సమస్థ వారు హేచ్.ఐ.వి /ఎయిడ్స్ చట్టము -2017 అమలు చేస్తున్నారని, ఈ చట్టము ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందని, ప్రతి జిల్లాలో ఈ చట్టము అమలు చేయుటకు వైద్యా ఆరోగ్య శాఖలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖా అధికారి అంబుడ్స్ మ్యాన్ లాగా వ్యహరిస్తారని, ఎయిడ్స్ మరియు చట్టము పై అవగాహనా కోసమూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తేలిపినారు. అలాగే జిల్లా లేప్రసి,ఎయిడ్స్ %ౘ% క్షయ నియంత్రణా అధికారి డాక్టర్ సగిలి రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా మే నేల మూడవ ఆదివారము అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినము నిర్వహిస్తామని, దీని ముఖ్య ఉద్యేశము ఎవరైతే హేచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి తో చనిపోయరో వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే ఈ వ్యాధి తో బాధపడుతూ ఉన్నారో వారికి మనోధైర్యాన్ని ఇస్తూ, సమాజములో చిన్నచూపు మరియు వివక్ష లేకుండా అవగాహన పేరగాలని, ప్రభుత్వ %ౘ% ప్రభుత్వేతర అధికారులు, ప్రజల సమన్వయంతో నిర్వహిస్తాం అని చెప్పినారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమామహేశ్వర రావు, డాక్టర్ . శశిభూషణ్ రేఢీ, డాక్టర్ ఉబేదుల్లా, మలేరియా అధికారి మనోరమ, జిల్లా సమన్వయం కర్త రమేష్ వైద్యాధికారులు, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, జిల్లా పాజిటివ్ నేట్ వర్క్ సిబ్బంది, ఏ.ఆర్ టి కేంద్రము వైద్యులు, ఎయిడ్స్ నివారణా ప్రోగ్రాం కౌన్సిలర్లు, క్షయ నివారణా మరియు లేప్రసి సిబ్బంది, స్వఛ్ఛంద సేవా సంస్థల సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎమ్ లు, క్షేత్ర స్థాఈ సిబ్బంది, జిల్లా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# చరిత్రలో నిలిచిపోయేలా కడప మహానాడు నిర్వహణ







**జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత**

**అన్ని ఏర్పాట్లు పూర్తి**

**సమన్వయంతో పనిచేస్తున్న కడప టీడీపీ క్యాడర్**

**ప్రాంతాల వారీగా భోజన వసతులు**

**మహానాడు కమిటీల నియామకం**

**టార్గెట్ కంటే అధికంగా రాయలసీమ నుంచి జన సమీకరణ**

**5 లక్షల మంది వచ్చే అవకాశం**

**ఇన్చార్జి మంత్రి సవిత**

కడప చీఫ్ బ్యూరో మే 18 పల్లె వెలుగు చరిత్రలో నిలిచిపోయేలా మహానాడును నిర్వహిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే క్యాడర్, నాయకుల కోసం అన్ని వసతులూ సిద్ధం చేశామన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలోని పబ్బావరంలో నిర్వహించే టీడీపీ మహానాడు ఏర్పాట్లపై ఆదివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా తన ఆధ్వర్యంలో టీడీపీ మహానాడు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. గతంలో నిర్వహించిన మహానాడు కంటే చరిత్రలో నిలిచిపోయేలా కడప మహానాడును నిర్వహించడానికి కడప నాయకులు, కార్యకర్తల సమన్వయంతో, ఐక్యమంతో పనిచేస్తున్నారన్నారు. మూడో రోజుల పాటు నిర్వహించే మహానాడు కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకలకు వీలుగా రూట్ మ్యాప్ రెడీ చేశామన్నారు. వసతుల వారీగా కమిటీలు నియమించామన్నారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన నాయకులకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి తమ ప్రాంతంలో, బీటెక్ రెడ్డి ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి అనంతపురం, సత్యసాయి జిల్లా టీడీపీ క్యాడర్ కు పులివెందులలో భోజన సదుపాయలు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో మిగిలిన ప్రాంత నాయకులకు కూడా మూడ్రోజుల పాటు అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నామన్నారు. ఇలా ఎక్కడికెక్కడ ఎటువంటి ఇబ్బందులు, అంతరాయాలు కలుగుకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. రాయలసీమ నాయకులు తమకు ఇచ్చిన టార్గెట్ మేరకంటే అదనంగా జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. మిగిలిన ప్రాంత నాయకులు తమ టార్గెట్ మేర జనసమీకరణ చేపట్టాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత కోరారు. అంతకుముందు పబ్బావరంలో మహానాడు నిర్వహించే ప్రాంతాన్ని మంత్రులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో కలిసి మంత్రి సవిత పరిశీలించారు. ఈ సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

**5 లక్షల మంది వచ్చే అవకాశం** 44వ టీడీపీ మహానాడుకు అయిదు లక్షల మంది క్యాడర్ వచ్చే అవకాశముందని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తెలిపారు. తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమ నుంచి మూడు లక్షల వరకూ జన సమీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. కడపలో మహానాడు నిర్వహణకు నిర?యించిన సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. మహానాడు విజయవంతానికి 13 కమిటీలు నియమించామన్నారు. టీడీపీతోనే రాయలసీమ అభివ ృద్ధి సాధ్యమవుతుందని, ఇదే విషయం చరిత్ర చూస్తే తెలుస్తుందని మంత్రి తెలిపారు. మహానాడు వేదికగా రాయలసీమ అభివ ృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు మరిన్ని వరాలు కురిపించే అవకాశముందని మంత్రి సవిత వెల్లడించారు.



# నమ్మి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తా..

## అట్టహాసంగా 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ నియామకం...

## 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి.



నెల్లూరు మే 18 (పల్లె వెలుగు : పార్టీ ఆవిరావం నుండి పార్టీని నమ్ముకోని.. పార్టీని అంట పెట్టుకుని.. పార్టీ కోసం శ్రమించే సామాన్య కార్యకర్తల నుండి నాయకుల వరకు వారి కష్టాలను గుర్తించి వారికి మహొన్నతమైన పదవులను కట్టబెట్టడంలో వైఎస్ఆర్సిపి తర్వాతే ఎవరైనా.. ఏ పార్టీకైనా దక్కుతుంది అని అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.వివరాల్లోకి వెళితే.. నెల్లూరు సిటీ మూడవ డివిజన్ కిసాన్ నగర్ స్థానికుడు అక్కల రెడ్డి నారాయణ రెడ్డి వైయస్సార్సీపీ పార్టీ ఆవిరావం నుండి పార్టీని నమ్ముకుని నిస్వార్ధంగా పార్టీ కొరకు తన శక్తి మేరకు శ్రమించిన యువ నాయకులు అక్కల రెడ్డి నారాయణరెడ్డి కి ఎట్టకేలకు వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు నగర వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మూడవ డివిజన్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ స్వయంగా మూడవ డివిజన్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా ఆదివారం నాడు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మూడవ డివిజన్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి నేను న్యాయం చేస్తాను అంటూ జగనన్న అడుగుజాడల్లో నడుస్తూ నగర వైసిపి ఇన్చార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో తన నిస్వార్ధ సేవను ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా మలుచుకుంటూ ప్రతినిత్యం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ.. ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేస్తున్నానంటూ.. నాపై నమ్మకంతో కూడిన బాధ్యతను అంతఃకరణ శుద్ధితో నిర్వహించే విధంగా పార్టీ యొక్క మనుగడను మున్ముందు మహొన్నతమైన స్థానానికి చేర్చే దిశగా పని చేస్తానని వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు నెల్లూరు నగర వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన సింధూరు తిరంగా జాతీయ పతాకంతో భారీగా ర్యాలీ





దెందులూరు చీఫ్ బ్యూరో మే 18 పల్లె వెలుగు హెూరెత్తిన వందేమాతర నినాదంతో ఉప్పొంగిన దేశ భక్తితో దెందులూరు నియోజకవర్గంలో కూటమి ఆధ్వర్యంలో భారీగా సాగిన తిరంగ ర్యాలీ – పాల్గొన్న ఏలూరు ఎంపీపుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు , అధికారులు , ప్రజలు ఆపరేషన్ సింధూర్ లో భాగం అయిన భారత త్రివిధ దళాలకు అభినందనలు అర్పిస్తూ ఆదివారం సాయంత్రం దెందులూరు లో 140 అడుగుల జాతీయ పతాకంతో భారీగా జరిగిన తిరంగా ర్యాలీ భారత సైన్యంలో సేవలు అందించిన మాజీ ఆర్మీ అధికారులను ఘనంగా సన్మానించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ మాట్లాడుతూ పెహల్గాం ఘటన ఎంతగానో దేశ ప్రజలను బాధపెట్టిందని తెలిపారు. గతంలో ఫ్లైట్ హైజాక్ సహా ఎన్నో టెర్రరిస్టు దాడులను భారత దేశం ఎదుర్కొందని, ఈసారి జరిపిన ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత శక్తి సామర్థ్యాలు సైతం ప్రపంచ దేశాలకు తెలిసి వచ్చేలా జరిగిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా కేవలం పాకిస్థాన్ లోని టెర్రరిస్టు స్థావరాలు పై మాత్రమే భారత సైన్యం దాడులు చేసిందని, పాకిస్తాన్లోని సామాన్య పౌరులను ఎక్కడా లక్ష్యంగా చేసుకుని దాడులు జరపలేదని, పాక్ దాడుల నుంచి భారత సైన్యం భారత పౌరులకు పూర్తి రక్షణ అందించిందని, అందుకు సంఘీభావం గానే రిటైర్డ్ ఆర్మీ అధికారులును కూడా ఘనంగా సన్మానించి వారికి అభినందనలు తెలపడం జరిగిందని, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ గారు తెలిపారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పెహల్గాం లో టెర్రరిస్టులు చేసిన ఘాతుకాన్నీ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సీరియస్ గా తీసుకునీ, ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని 9 టెర్రరిస్టు స్థావరాలపై భారత వాయుసేన దాడి చేస్తే... పాకిస్తాన్ మన దేశ సామాన్య పౌరులే లక్ష్యంగా డ్రోన్ దాడులకు కాల్పులకు తెగబడింది. కానీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో మన భారత రక్షణ వ్యవస్థ పాక్ దాడులను సమర్థవంతంగా తిప్పి కొట్టాయి.. అంతే కాకుండా మన భారత వాయుసేన పాక్ లోని వైమానిక స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేసిందనీ ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తెలిపారు. ఒకవైపు మన దేశ పౌరులకు రక్షణ కల్పిస్తూ మరోవైపు శత్రుదేశం పై భారత రక్షణ వ్యవస్థ విజయవంతంగా దాడులు చేసిన నేపథ్యంలో మన భారత సైన్యానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి సంఘీ భావంగా ఈరోజు దెందులూరు నియోజక వర్గంలోనీ కూటమి పార్టీల ఆధ్వర్యంలో దెందులూరులో తిరంగా ర్యాలీ చేపట్టడం జరిగిందనీ అన్నారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో భారత్ ఒక శక్తివంతమైన దేశంగా రూపొందుతుందనీ , దేశ సమగ్రత కోసం, రక్షణ కోసం ప్రధాని మోదీ తీసుకునే ప్రతి నిర?యాలకు యావత్ దేశం మొత్తం ఈరోజు మద్దతుగా నిలుస్తుంది. ఈ సందర్భంగా పాక్ జరిపిన దాడుల్లో వీర మరణం పొందిన మన భారత జవాన్లకు నివాళి అర్పిస్తున్నాం అని, అదేవిధంగా భారత త్రివిధ దళాలలో తమ సేవలు అందించిన మాజీ ఆర్మీ ఉద్యోగులను, సిబ్బందిని కూడా ఈ సందర్భంగా దెందులూరు లో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలపడం జరిగిందని, దేశ సమైక్య సూార్తిని , సమగ్రతను దెబ్బతీసే ఏ అంశాలను కూడా అటు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం ఉపేక్షించదని, దేశం కోసం, రాష్ట్రం కోసం సర్వకాల సర్వావస్థల యందు ఎలాంటి సేవకైనా కూటమి పార్టీల తరఫున తామంతా సిద్ధంగా ఉన్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# రైతు పొలంలో రూ.35 వేల కోట్ల విలువ చేసే బంగారం...

ఫ్రాన్స్‌లోని ఓ రైతు రాత్రికి రాత్రే కోటీశ్వరుడయ్యే అద ృష్టం తలుపుతట్టినా, ప్రభుత్వ నిబంధనలు ఆయన ఆనందాన్ని ఆవిరి చేశాయి. తన పొలంలో సాధారణ పరిశీలన చేస్తుండగా, ఊహించని విధంగా భారీ బంగారు నిక్షేపాలు బయటపడటంతో ఆ రైతు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. అయితే, ఈ విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే ఫ్రెంచ్ ప్రభుత్వం రంగంలోకి దిగి, తదుపరి కార్యకలాపాలన్నింటినీ నిలిపివేసింది. మధ్య ఫ్రాన్స్‌లోని ఆవెర్న్ ప్రాంతానికి చెందిన 52 ఏళ్ల రైతు మైఖేల్ డూపాంట్, రోజూ మాదిరిగానే తన వ్యవసాయ భూములను పరిశీలిస్తున్నారు. ఆ సమయంలో పొలం పక్కనే ఉన్న వాగులో ఏదో మెరుస్తున్న వస్తువు ఆయన కంటపడింది. “నేను రోజూలాగే నా పొలాన్ని చూసుకుంటున్నాను. అప్పుడు పక్కనే ఉన్న వాగులో బురదలో ఏదో మెరుపు కనిపించింది. కొంచెం లోతుగా తవ్వగానే, నా చేతిలో ఉన్నది చూసి నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను,” అని మైఖేల్ డూపాంట్ ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు డైలీ గెలాక్సీ పత్రిక పేర్కొంది. ఆయన చేతికి చిక్కినవి స్వఛ్ఛమైన బంగారు గడ్డలు కావడంతో ఈ వార్త వేగంగా వ్యాపించింది. ఈ ఆకస్మిక ఆవిష్కరణ గురించి తెలియగానే నిపుణులు, అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఆ భూమిలో 150 టన్నులకు పైగా బంగారం ఉండవచ్చని, దీని విలువ సుమారు 4 బిలియన్ యూరోలు (దాదాపు రూ.35 వేల కోట్లకు పైగా) ఉంటుందని భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో బంగారం దొరకడం అనుభవజ్ఞులైన జియాలజిస్టులను సైతం ఆశ్చర్యానికి గురిచేసిందని డైలీ గెలాక్సీ తెలిపింది. అయితే, మైఖేల్ డూపాంట్ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. ప్రభుత్వ అధికారులు వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుని, ఫ్రాన్స్ సహజ వనరుల చట్టాల ప్రకారం తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఎలాంటి తవ్వకాలు లేదా వెలికితీత పనులు చేపట్టరాదని ఆదేశించారు. పర్యావరణంపై ప్రభావం, చట్టపరమైన చిక్కులపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# కళారాధన నూతన కార్యవర్గ ఎన్నిక







## -అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ప్రతినిధి. మే 18 . పల్లె వెలుగు ):** ఆదివారం మధుమణి నర్సింగ్ హొమ్ సమావేశ భవనంలో నిర్వహించిన కళారాధన వార్షిక సర్వసభ్య సమావేశంలో రామన్న రెండు సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కళారాధన స్థాపించి 25 సంవత్సరాలైన సందర్భంగా రజతోత్సవ వేడుకలను ఏడాది పొడవునా రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ముందుగా గత 25 సంవత్సరాల కాలంలో కళారాధన కు కళా రంగానికి సేవలు అందించి దివంగతులైన 30 మంది కళాకారుల కళా సేవలను గుర్తుచేసుకొని ఘనంగా నివాళులర్పించారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ నంద్యాలలో కళలను,కళాకారులను ప్రోత్సహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి స ృజనాత్మక శక్తులు వెలికి తీయాలనే సదాశయంతో 2000 సంవత్సరంలో 300 మంది కళాకారులతో కళారాధన స్థాపించామని,25 సంవత్సరాల సుదీరకాలం కార్యక్రమాలను నిరంతరం క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు.ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి క ృష? కళారాధన నిర్వహించిన కార్యక్రమాలను వివరించగా, సభ్యులు వాటిపై సమీక్ష నిర్వహించారు.రజతోత్సవ కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే కళాసాధన వేసవి శిక్షణ శిబిరాలు, ఆగస్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలని పురస్కరించుకుని నిర్వహించే మాత ృభూమికి కళార్చన కార్యక్రమాలతో పాటు రాష్ట్రస్థాయి లో నాటకోత్సవాలు, చిత్రలేఖన పోటీలు,చిత్ర కళా ప్రదర్శనలు, సంగీత, న ృత్య ఉత్సవాలు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కు చెందిన జానపద కళా రూపాల ప్రదర్శనలు, కవి సమ్మేళనం, అష్టావధానం, భువన విజయం వంటి సాహితీ కార్యక్రమాలతో పాటు సాహితీ సదస్సులు, కార్య శాలలు నిర్వహించాలని సర్వసభ్య సమావేశంలో చర్చించి వార్షిక ప్రణాళిక రూపొందించారు. ఈ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ కళారాధన నంద్యాలలో సాంస్క ృతిక కార్యక్రమాలకు చిరునామాగా నిలిచి కళా రంగ అభివ ృద్ధికి చేసిన సేవలు విశిష్టమైనవన్నారు. నంద్యాల కళావైభవాన్ని రాష్ట్ర, దేశ వ్యాప్తంగా తీసుకువెళ్లారని ప్రశంసించారు.

**కళారాధన నూతన కార్యవర్గం:** డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షులుగా, డాక్టర్ రవి క ృష? ప్రధాన కార్యదర్శిగా, గౌరవ సలహాదారుగా వెదుర్ల రామచంద్రరావు, కార్య నిర్వాహక కార్యదర్శులుగా ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, రవి ప్రకాష్, అన్నెం శ్రీనివాసరెడ్డి, పత్తి రంగనాథ్, ఉపాధ్యక్షులుగా ఏవిఆర్ ప్రసాద్, బి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, షావలి రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా డిసీపీ శర్మ, అవ్వారు శేష ఫణి, సోమేశుల నాగరాజు,నాగలింగేశ్వర రెడ్డి, సలహా మండలి సభ్యులుగా కందుకూరి శ్రీరామ్మూర్తి, చిత్తలూరి రాంప్రసాద్, పసుపులేటి జనార్ధన్,దేవరశెట్టి శ్రీనివాసులు,వి.వి.శివరామిరెడ్డి, చింతలపల్లి కోటేష్, లాలి స్వామి,పోసిన సుబ్బారావు. వివిధ విభాగాలకు కార్యదర్శులు, సహాయ కార్యదర్శులను ఎన్నుకున్నారు. సాంఘిక నాటక విభాగానికి సుధాకర్, అన్వర్ భాష, పౌరాణిక పద్య నాటకానికి సుబ్బ రత్న కుమార్, రామబ్రహ్మం, శాస్త్రీయ న ృత్యానికి లలితా సరస్వతి, ప్రజ్వల, శాస్త్రీయ సంగీత విభాగానికి కళ్యాణి, అపర?, సాహిత్యానికి నీలం వెంకటేశ్వర్లు, నరేంద్ర మరియు వెంకటేశ్వర్లు, చిత్రలేఖన విభాగానికి సీతా రామ్, సుదర్శన్, హస్తకళల విభాగానికి గణేష్, సుహాసిని, ఆధునిక న ృత్యానికి రజాక్, సతీష్, లలిత సంగీత విభాగానికి శివకుమార్, నాగేంద్ర, సామాజిక సేవ విభాగానికి రవీంద్ర, సందీప్, జానపద కళ విభాగానికి శంభు ప్రసాద్, రామసుబ్బయ్య మరియు సత్యనారాయణ, మహిళా విభాగానికి శారదాబాయి, సరోజ బాయి, పత్రికా ప్రజా సంబంధాల విభాగానికి ఎం.పీ.వి. రమణయ్య, నాగప్రసాద్, ప్రచార విభాగానికి చంద్రమోహన్,చంద్రమౌళీశ్వర రెడ్డి, సాంకేతిక విభాగానికి వాసు కుట్టి, మజీద్, యువజన విభాగానికి రాజశేఖర్,బాలక ృష?, కార్యాలయ కార్యదర్శిగా ఆలా మధు, కార్యవర్గ సభ్యులుగా వింజమూరు క ృష?మూర్తి, ఆంద్రూస్, భాస్కర్ రెడ్డి, కొప్పుల ప్రసాద్ వీరయ్య మహబూబ్ బాషా ,నీలకంఠమాచారి , కూరాకు జనార్ధన్ లు ఎన్నికయ్యారు.

# జనం కోసం జన విజ్ఞాన వేదిక

## మర్రిపాడు మహాసభలో జేవీవీ వక్తలు వక్తలు నూతన కార్యవర్గం ఎంపిక

**మర్రిపాడు మే 18 (పల్లె వెలుగు** జనం కోసం జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని జేవీవీ వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన మర్రిపాడు యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం మండలం మహాసభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహనను పెంచుకొని ఉండి తీరాలన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ నిషేధం ఎంతో అవసరంతో కూడుకున్న పని అని అన్నారు. అనంతరం ఆ ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలు గురించి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేధాన్ని విధించినప్పటికీ విచ్చలవిడిగా వాడుతున్నారే తప్ప వాటి వల్ల వచ్చే అనర్థాలను మారుస్తున్నారన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధం పై ద ృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆ నిషేధంపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నూతన కమిటీ ఎన్నిక: ఈ మహాసభలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గోపీనాథ్, ఆరికట్ల పుల్లయ్యను, అధ్యక్షులుగా ఎం వి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా కన్నెమరకల శ్రీనివాసులు, కె. వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా షేక్ రసూల్ బాబు లతోపాటు మరో




పదిమంది సభ్యులను నియమించడం జరిగింది. అనంతరం వైద్యాధికారి గోపీనాథ్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కే శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కొక్కంటి పోలయ్య, ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం నాయకులు మూలివెంగయ్య, ఐద్వా నాయకురాలు మూలి ప్రమీల, మాజీ మండల వైసీపీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియాలు మన నాగరికతకు దర్పణాలు జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం చీఫ్ బ్యూరో మే 18 పల్లె వెలుగు** విభిన్న సంస్కృతులను తరతరాలకు పరిచయం చేసే విజ్ఞాన భాండాగారాలు సంస్కృతి, చారిత్రక పరిరక్షణలో మ్యూజియాల పాత్ర విశిష్టమైనదని చారిత్రక ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ట్రెక్కింగ్‌తో ఖిల్లాకు చేరుకున్న కలెక్టర్ సంస్కృతి, చారిత్రక సంపద పరిరక్షణలో మ్యూజియాల పాత్ర విశిష్టమైనదని.. ఇవి విభిన్న సంస్క ృతులను తరతరాలకు పరిచయం చేసే విజ్ఞాన భాండాగారాలని, మ్యూజియాలు కేవలం జ్ఞాపకాల గదులు మాత్రమే కాదని.. అవి మన నాగరికతకు దర్పణాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

ఆదివారం అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం (%×త్‌వతీఅఫ్‌ఆశీఋశ్రీ వీబంవబఎ ఋఎ%) సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. ఆర్కియాలజీ, రెవెన్యూ, పర్యాటకం, పట్టణ పరిపాలన తదితర శాఖల అధికారులు, అడ్వెంచర్, టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి కొండపల్లి కోటలోని మ్యూజియంను సందర్శించారు. కొండపల్లి బొమ్మల కళాకారుల వీధి నుంచి ఖిల్లాకు ట్రెక్కింగ్ చేశారు. కొండపల్లి ఖిల్లా ప్రాంత గొప్ప వారసత్వ పరిరక్షణపై నిబద్ధతను చాటిచెప్పే లక్ష్యంతో ఈ పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వేగంగా మారుతున్న సమాజాల్లో మ్యూజియాల భవిష్యత్తు అనే ఇతివ ృత్తంతో ఈ ఏడాది అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని.. ఆధునిక సమాజ అవసరాలకు అనుగుణంగా, చారిత్రక వారసత్వాన్ని కాపాడుతూ మ్యూజియాల అభివ ృద్ధి చెందుతున్న తీరుకు ఇది అద్దంపడుతుందని పేర్కొన్నారు. చారిత్రక ఔన్నత్యాన్ని కళ్ల ముందుంచే సజీవ తరగతిగదులైన మ్యూజియాలను ప్రజలు ముఖ్యంగా యువత, విద్యార్థులు సందర్శించాలని.. విజయవాడలోని బాపూ మ్యూజియం, కొండపల్లికోటలోని మ్యూజియం వంటివాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేగంగా మారుతున్న మన ప్రపంచంలో మనం ఎక్కడి నుండి వచ్చామో అర్థం చేసుకోవడానికి ఇవి సహాయపడతాయని, అదేవిధంగా మనం ఏ దిశగా వెళు_న్నామనే దానిపై మార్గదర్శక జ్ఞానాన్ని అందిస్తాయన్నారు. వివిధ రాజవంశాల చారిత్రక ప్రయాణానికి చిహ్నాలుగా ఉన్న పురాతన కొండపల్లి కోటలో సంప్రదాయ కొండపల్లి బొమ్మల నుండి అరుదైన కళాఖండాలు, శాసనాల వరకు



ఉన్నాయన్నారు. కొండపల్లి ఖిల్లాను పర్యాటకంగా అభివ ృద్ధి చేసేందుకు క ృషిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రణాళిక ప్రకారం క ృషిచేస్తున్నామన్నారు. సమాజంలో మ్యూజియాల విశిష్టతపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి.. విద్యా సంస్థలు, పౌర సమాజం, ప్రజలు ఇలాంటి వారసత్వ కార్యక్రమాలకు మద్దతిచ్చి, భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఎఫ్‌వో సతీష్, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, ఏపీ అడ్వెంచర్ అసోసియేషన్, విజయవాడ ప్రెసిడెంట్ తరుణ్ కాకాని, ఏపీ టూరిజం అథారిటీ కన్సల్టెంట్ సాహితి, టూర్స్ అండ్ ట్రావెల్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు

## ప్రధానోపాధ్యాయుడు రవీందర్ అకస్మాత్తుగా మృతి

**ములుగు జిల్లా బ్యూరో( (పల్లె వెలుగు ) మే 18:** ప్రధానోపాధ్యాయులు కొరగంట్ల రవీందర్ మ ృతి పట్ల తీవ్ర దిగ్రారేతి వ్యక్తం చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రవీందర్ మంచి మ ృదు స్వభావం కలిగిన వ్యక్తి ఉద్యోగ రిత్యా ఉపాధ్యాయ వ ృత్తిలో కొనసాగుతూ ఎంతో మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పిన గొప్ప వ్యక్తి కొరగంట్ల రవీందర్ ( హెచ్ఎం ఎంపీపీఎస్) కొద్దిసేపటి క్రితం మ ృతి చెందగా ఆయన మ ృతి పట్ల తీవ్ర దిగ్రారేతి వ్యక్తం చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఈ సందర్భంగా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేస్తూ వారికి ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని అన్నారు వారి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన మ ృతి ఉపాధ్యాయ వ ృత్తికి తీరని లోటని మంత్రి సీతక్క అన్నారు



## వాసాపురంలో తొలి రోజు వైభవంగా 3వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



**రుద్రవరం ప్రతినిధి మే 18 పల్లె వెలుగు :** రుద్రవరం గ్రామం కొండ మాయ పల్లె పంచాయతీ వెలగలపల్లె గ్రామ పొలిమేరలలో గల శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో 3వ వార్షికోత్సవ వేడుకలు ఆద్యంతంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. వేడుకల భాగంగా, పురాతన వెంకటేశ్వర స్వామి ప్రతిష' మహెూత్సవం మరియు వకులా మాత అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష' కు సంబంధించిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మొదటి రోజున విశ్వక్షేన పూజ, పుణ్యాహవాచనం, వాస్తు హెూమం, క్షీరాధివాసం, దాన్యాధివాసం, అదివాస హెూమం, శాంతి హెూమం, తీర్థ ప్రసాద గోష్టి లాంటి సంప్రదాయ ఆచారాలు వైదిక శ్రద్ధతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిరుమల తిరుపతి దేవస్థానం పండితులు శ్రీ మాల్యపంతం శ్రీనివాస దీక్షితులు గారి ఆధ్వర్యంలో, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వారణాసి గోపి శర్మ గారి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామ మరియు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి మరియు అమ్మవారి దర్శనం చేసుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు.



## హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారిని ఆదరించండి డా. భాస్కర్



**కర్నూలు పల్లె వెలుగు** హెచ్ఐవి/ ఎయిడ్స్ తో మరణించిన కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు ప్రపంచవ్యాప్తంగా మే నెల మూడో ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే గా పాటించడం 1983 నుండి ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ హెచ్ఐవి తో పోరాడిన వారిని స్మరించుకునేందుకు హెచ్ఐవి తో జీవిస్తున్న వారి పట్ల వివక్ష ను రూపుమాపేందుకు అలాగే హెచ్ఐవి నియంత్రణలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకునేలా జాగ ృతం చేసేందుకు ఈ అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నాడు ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలని కోరారు. హెచ్ఐవి తో మరణించినవారికి సంఘీభావంగా సర్వజన ఆసుపత్రి లోని క్షయ నియంత్రణ కార్యాలయం వద్ద నుండి కలెక్టరేట్ కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా. భాస్కర్, విభాగం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, ఏ.ఆర్.టి. కేంద్ర వైద్యాధికారి డా. ఉదయిని, లెప్రసి విభాగం డిపిఎమ్ఓ సుబ్రమణ్యం, రీజినల్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరమ్మ, నేస్తం పాజిటివ్ నెట్వర్క్ అధ్యక్షురాలు సుధారాణి, నాగరాజు, లింక్ వర్కర్స్ స్కీం పి ఆర్ పి నాగరాజు, ప్రాజెక్ట్ మేనేజర్ మునీర్ వారి సిబ్బంది, కౌన్సిలర్లు గౌస్ భాషా, మహమ్మద్ వినోద్, నెల్సన్, విజయ్, జగదీశ్వరుడు, ల్యాబ్ టెక్నీషియన్లు మధుబాబు, సుధాకర్ రెడ్డి, లింక్ వర్కర్ స్కీమ్ సిబ్బంది చక్రవర్తి, మాబున్ని, చిట్టి రాణి,

## నిలిచిన రోడ్డు విస్తరణ పనులు. ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు గ్రామస్తులు



**రుద్రవరం ప్రతినిధి మే 18 పల్లె వెలుగు :** మండల కేంద్రం రుద్రవరం నుంచి నరసాపురం వైపు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో చాగలమర్రి నుంచి మహదేవపురం వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం నిధులు మంజూరు అయ్యాయి. దీంతో నరసాపురం వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయ్యాయి. నరసాపురం నుంచి రుద్రవరం వరకు పనులు నిలిచిపోవడంతో ప్రస్తుతం కాంట్రాక్టర్లు పనులు తిరిగి ప్రారంభించారు. ప్రారంభించిన రెండు రోజులకే పనులను నిలిపివేశారు. రోడ్డు మరమ్మతుల కోసం తీసిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. వాహనాలు రాకపోకల సమయంలో ఎదురెదురు పడిన సందర్భాలలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గత రెండు రోజుల క్రితం తువ్వపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రోడ్డు మరమ్మతుల కోసం తీసిన గుంతలో పడి తీవ్రంగా గాయపడ్డారు. అలాగే ఈ రహదారి వెంట మహానంది, అహెూబిలం , చాగలమర్రి, ఆళ్లగడ్డ తదితర గ్రామాలకు నిత్యం వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి. ప్రస్తుతము భారీ వర్షాలు కురుస్తుండడంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వాహనాలు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాహనదారులు నడుపుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులు ఇలా అర్ధాంతరంగా ఆగిపోవడం పట్ల వాహనదారులు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు నాయకులు తమ స్వార్థం కోసము ఇలా రోడ్డు నిర్మాణ పనులను ఆపడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వెంటనే ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించాలని ప్రయాణికులు గ్రామస్తులు కోరుతున్నారు.

## ధర్మవరం- మచిలీపట్నం రైలు పునరుద్ధరణ.!

**ధర్మవరం సత్యసాయి జిల్లా మే 18 పల్లె వెలుగు ప్రతినిధి** ధర్మవరం రైల్వే జంక్షన్లో గత కొన్నిరోజులుగా పనులు జరుగుతుండటంతో, మచిలీపట్నం (17215/16) రైలు అనంతపురం నుంచి నడిచేది. నేటి నుంచి ఈ రైలు ధర్మవరం నుంచి యథావిధిగా బయల్దేరుతుందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నంలో బయలుదేరిన రైలు, ఆదివారం ధర్మవరం చేరుతుందని, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్తుందని రైల్వే అధికారులు తెలిపారు.



# చాట్రాయి లో ఉత్సాహంగా తిరంగా యాత్ర




**సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు మద్దతుగా నినదించిన చాట్రాయి**

**సైనికా సలాం అంటూ సాగిన తిరంగ యాత్ర**

**భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నాం**

**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

ఏలూరు/(చాట్రాయి),చీఫ్ బ్యూరో మే18 పల్లె వెలుగు దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాల వల్లే భారత భూభాగంలో మనందరం ఆనందంగా జీవిస్తున్నామని రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

**ఆపరేషన్ సిందూరు కు మద్దతుగా** ఆదివారం సాయంత్రం నిర్వహించిన తిరంగా ర్యాలీలో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు నూజివీడు నియోజక వర్గంలోని చాట్రాయి ఎన్టీఆర్ సెంటర్ వికాస్ స్కూల్ దగ్గర నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర నిర్వహించిన తిరంగ యాత్రలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భారీగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందరరేగా పహల్గాం ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు, ఆంధ్రప్రదేశ్ కు చెందిన అమరవీరుడు మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి ప్రార్థించారు. ఈ సందరరేగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందరరేగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణచడానికి సరిహద్దుల్లో పోరాటం సాగిస్తున్న సైనికులకు తామంతా వెన్నంటి ఉంటామని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేసారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత %--% ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శనమన్నారు. మన స్త్రీల నుదుటి సింధూరాన్ని చెరిపివేస్తే ఆ దుష్టముష్కరులపై ఏ రకమైన ప్రతీకారం తీర్చుకుంటామో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. ఈ సందరరేగా ప్రధాని మోదీ ధీరత్వాన్ని మంత్రి పార్థసారథి కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్ ఉగ్రస్థావరాలపై దాడి జరిపి భారతదేశ ప్రతిష్టను నిలబెట్టారున్నారు. తీవ్రవాదులు భారత్ పై దండెత్తితే ఆపరేషన్ సింధూర్ ద్వారా సమాధానం చెప్పిన ప్రధాన మోదీకి, ఆయనకు సహకరించిన జవాన్ లకు సెల్యూట్ అని చెప్పారు. నేడు

**మనం చేస్తున్న ప్రతి కార్యక్రమం** సరిహద్దుల్లో ఉండి పోరాడుతున్న సైనికుల ఆత్మస్థైర్యానికి, ధైర్యానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులు తామంతా వెన్నంటే ఉంటామని స్పష్టం చేశారు. ఏపీకి చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల




జెండా నీడలో.ముందుకు వెళ్తూ భారతమాత ఆశీస్సులతో సైనికులతో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగంఉప్పొంగుతాయని అందుకే మువ్వన్నెల జెండాను పట్టుకొని తిరంగా ర్యాలీ ద్వారా తామంతా భారతీయులమనే నినాదాన్ని ప్రతిధ్వనించేలా నినదించాలని పిలుపునిచ్చారు.

**2014 అనంతరం భారత** సైనికుల మీద దాడులు చేసినట్లయితే ఊరుకునే పరిస్థితి లేదని సర్జికల్ స్ట్రిక్,ఆపరేషన్ సింధూర్, త్రివిధ దళాల

**రూపంలో పొరుగుదేశానికి ప్రధాని** మోదీ గట్టి సంకేతాన్ని, సందేశాన్నిచ్చారని తెలిపారు. పెహల్గాంలో అమాయకులైన

పౌరులని భార్యా పిల్లల ముందే ఉగ్రవాదులు హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా తిరంగా ర్యాలీకి తమ సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ప్రజలకు పేరుపేరున మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ తిరంగ యాత్రలో తహసిల్దార్ ఈశ్వర్ ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎంఈఓ బ్రహ్మాచారి, ఏపిఎం వెంకటేశ్వరరావు, మందపాటి మందపాటి బస్వా రెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు మందలపు జగదీష్, బొట్టు లక్ష్మణరావు, బిజెపి నాయకులు రాజ ,అధిక సంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో మరో యువకుడి హత్య.!



రాయదుర్గం అనంతపురం జిల్లా మే 18 పల్లె వెలుగు ప్రతి నిధి అనంతపురం జిల్లా రాయదుర్గం మండల పరిధిలోని కొంతానపల్లి గ్రామ సమీపంలో, ఓ యువకుడిని గొంతుకోసి చంపిన ఘటన కలకలం రేపింది. ఆదివారం తెల్లవారు జామున గుర్తు తెలియని దుండగులు బోయ వినోద్ కుమార్ అనే యువకుడిని గొంతు కోసి చంపినట్లు సమాచారం. అర్బన్ సీఐ జయనాయక్ ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మ ృతుడు అదే గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

**- ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ ఏ ఐ ఎస్ యు**



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 18 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖల్లో, విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ కడప జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాటాడుతూ ఎంతో కష్టపడి విద్యార్హతలు సాధించిన నిరుపేదలైన యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. 2023లో అప్పటి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులపై ద ృష్టి పెట్టి అందుకు అనుగుణంగా ఉద్యోగాల భర్తీ చేపట్టిందన్నారు. ఆ తర్వాత నుండి ఇప్పటిదాకా ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అందువల్ల నిరుద్యోగులైన విద్యావంతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి నియామక ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రమేష్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సుమారు రూ,72 లక్షల ముఖ్యమంత్రి సహాయనిది అందించిన మంత్రి కొలుసు పార్థసారథి







**పేదవాడి పూర్తి ఆరోగ్య భద్రత నాది మంత్రి కొలుసు పార్థసారధి కేవలం కొన్ని నెలల్లో 102 మందికి గాను చికిత్స చేయించుకున్న బాధిత కుటుంబాలకు సుమారు రూ,72 లక్షల అందించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

నూజివీడు, చీఫ్ బ్యూరో మే18 పల్లె వెలుగు అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గ ృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో నూజివీడు పట్టణం మరియు చాట్రాయి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిది నుండి 102 మందికి గాను సుమారు రూ, 72 లక్షల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందించారు, ఆనారోగ్యంతో బాధపడుతున్నావారి కుటుంబాలకు చికిత్స చేయించుకున్న వారు ఆర్థికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారి ద ృష్టికి తీసుకురాగా కొన్ని నెలల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. మరియు వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది నుండి సుమారు రూ,72 లక్షల చెక్కులు బాధితులకు అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధినుండి చెక్కులు అందుకొన్న బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారన్నారు, గత ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా తుంగలో తొక్కిందని కూటమి ప్రభుత్వం పేదల వైద్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యపరికరాలు,నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకో వాలన్నారు, అంతే కాక గతంలో వైద్యం చేయించుకున్న మెడికల్ బిల్స్ ఉంటే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం అందిస్తానని నేరుగా నన్ను కలిసి ఆర్థిక సహాయం పొందవచ్చు అన్నారు, వైద్యం కోసం ఎమర్జెన్సీ సమయంలో నేరుగా నాతో మాట్లాడి ప్రభుత్వం నుండి మెరుగైన వైద్య సేవలు పొందాలని మంత్రి తెలిపారు,ఏ ఒక్క పేదవాడు డబులే లేక మెరుగైన వైద్యానికి దూరం కాకూడదనే ద ృఢ సంకల్పంతో ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు,ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న జగ్గయ్యపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- నందిగామ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- కలెక్టరేట్‌లోనూ అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 18 పల్లె వెలుగు ఈ నెల 19వ తేదీ లిసోమవారం నందిగామ డివిజన్ లోని మండలాలకు చెందిన ప్రజల సౌకర్యార్థం జగ్గయ్యపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) జిల్లాస్థాయి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని నందిగామ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాస్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతోందని.. అయితే ఈసారి నందిగామ డివిజన్ ప్రజల సౌకర్యార్థం సమీపంలోనే ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు , జగ్గయ్యపేట 'బి' కన్వెన్షన్ సెంటర్లో ఉదయం 10 గంటల నుండి అర్జీల స్వీకరణ ప్రారంభమవుతుందన్నారు. నందిగామ డివిజన్ తో పాటు మిగిలిన ప్రాంతాల ప్రజలు కూడా అర్జీలు సమర్పించవచ్చని.. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో కూడా అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎప్పటి మాదిరిగానే డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

# కోసిగిలో తిరంగా ర్యాలీ




మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి: కోసిగి.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా కోసిగిలోని ప్రధాన రోడ్డులో ఆదివారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్రారెడ్డి తో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి ప్రతికారంగా సైనిక బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందుర్ మన దేశ సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి సర్కిల్ వరకు భారీ జెండాతో ర్యాలీ నిర్వహించారు. భారత్ అంటే పాకిస్తాన్ కు వణుకు పుట్టిందన్నారు.మన దేశం జోలికి వస్తే ఏం జరుగుతుందో 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. పాక్ లోని ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం చేసి. మనపై దాడికి ప్రయత్నించిన శత్రుసేనను తిప్పికొట్టి , వాళ్ల సైనిక, వాయు స్థావరాలను దెబ్బకొట్టిన ఘనత నిస్సందేహంగా మన సైనికులదేనన్నారు.మన దేశ శౌర్యపరాక్రమాలను ఘనంగా చాటిన సైనికులు, త్రివిధ దళాలకు సంఘీభావంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రకు ప్రజల నుంచి వస్తున్న మద్దతు అమోఘమన్నారు. స్వఛరేదంగా పాల్గొంటున్న వేలాది ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తు రెడ్డి , రామిరెడ్డి ఆయా గ్రామాల టిడిపి నాయకులు , మండల నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి ఎంపీ బైరెడ్డి శబరి

**ఎంపీకి ఘన స్వాగతం పలికిన తేజనాథ్.**



శిరివెళ్ల :పల్లె వెలుగు నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గం ప్రతి మండలం లో అభివ ృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శిరివెళ్ళకు ఆదివారం వచ్చిన ఎంపీ బైరెడ్డి శబరికి స్థానిక జనసేన పార్టీ నాయకులు తేజ నాథ్ అధ్యర్యంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీ ద ృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందరరేగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివ ృద్ధి సంక్షేమానికి పెద్ద వేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులు నిరి?త సమయంలోగా పరిష్కరించేందుకు క ృషి చేస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలోని టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలకు అభివ ృద్ధి సంక్షేమ పథకాలలో అర్హులైన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఈ సందరరేగా ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు కోటపాడు మాజీ సర్పంచ్ ఆర్ ఓబుళ కొండారెడ్డి, పసుల నరేంద్ర, పెసరాయి చాంద్ బాషా, తలారి పెద్ద బాలయ్య, పటాన్ ఇబ్రహీం ఖాన్, తేజ, నాగరాజు శెట్టి, జిల్లెల విజయ సింహా రెడ్డి, గౌండ వలి, భవానీ శంకర్, నవీన్, సాయి , సి మధు తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీరప్ప ఊరు దేవర తిరుణాల సందర్భంగా పాల్గొన్న గౌరు జనార్దన్ రెడ్డి.



పల్లె వెలుగు గడివేముల. నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో గల కరిమద్దెల గ్రామంలో బీరప్ప తిరుణాల సందరరేగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే చరితరెడ్డి కుమారుడు గౌరు జనార్దన్ రెడ్డి పాల్గొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి కత్తి శివారెడ్డి, అర్చకులు జనార్దన్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ వల్ల కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయి పట్టణ సీఐ యుగంధర్



ఆళ్లగడ్డ ప్రతినిధి మే 18 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని పెద్ద చింతకుంటలో ఆదివారం రాత్రి పట్టణ పోలీసులు సభను నిర్వహించారు. పట్టణ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో ఫ్యాక్షన్ వల్ల కలిగే నష్టాలు, సైబర్ క్రైమ్, లోన్ అప్స్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలోని చింతకుంటలో అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలంతా సంఘీభావంగా జీవించాలని సీఐ యుగంధర్ సూచించారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ షేక్ నగీనా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపేటలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట చీఫ్ బ్యూరో మే 18 పల్లె వెలుగు కొత్తపేటలోని బాబానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి మరియు పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యంతో కలసి ఆవిష్కరించారు. ఈ సందరరేగా సత్యానందరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచే రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత అంబేద్కర్ దని కొనియాడారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు క ృషి చేసి వాటిని సాకారం చేసుకోవడమే అంబేద్కర్ కు మనమిచ్చే గౌరవం అని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు .



# రాజకీయ దురుద్దేశాలతో వేధించడం మంచిది కాదు

**రెడ్ బుక్ రాజ్యాంగానికి ఇది పరాకాష్ట**
**మాజీ సీఎం జగన్ ను రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్రలు**
**మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**

మంత్రాలయం , మే 18, న్యూస్ : – మాజీ ఐఎఎస్ అధికారి ధనుంజయ్య రెడ్డి, మాజీ ఓఎస్డీ కృష? మోహన్ రెడ్డిల పై రాజకీయ దురుద్దేశాలతో అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగరెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని ఓ వసతి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని లిక్కర్ స్కాం జరిగిందంటు విచారణ పేరుతో ఐఎఎస్ అధికారి ధనుంజయ్య రెడ్డి, అప్పటి ఓఎస్డీ కృష?మోహన్ రెడ్డి ని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. 2019లో వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 43 వేల బెల్టు షాపులు తీసివేయడం, 4380 పర్మిట్ రూంలు రద్దు చేయడం జరిగిందని వివరించారు. టీడీపీ హయాంలో 25 వేల కోట్ల లిక్కర్ స్కాం జరిగిందని సీఐడీ అధికారులు నిర్ధారణ చేయడం జరిగిందని టీడీపీ హయాంలో 69 శాతం మద్యం అమ్మకాలు జరిగితే వైస్సార్సీపీ హయాంలో మద్యం అమ్మకాలు తగ్గుతు వచ్చాయన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు చేయలేక వైస్సార్సీపీ నేతలు, అప్పటి అధికారులు, సోషల్ మీడియా కార్యకర్తలు లక్ష్యంగా అక్రమ కేసులు పెట్టడమే కూటమి పనిగా పెట్టుకుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైస్సార్సీపీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి ఎంత మంచి వాడో...... అంతే మెండి వాడు..... అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడు కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదు......కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా కేసులు, దాడులు జరుగుతున్నాయి. వైఎస్సార్సీపీ



అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంతకి రెట్టింపు స్థాయిలో రివైంజ్ ఉంటుందని మండిపడ్డారు. గ్రామాల్లో ఇబ్బందులు పడిన నాయకులు, కార్యకర్తలు జగన్ మోహన్ రెడ్డి చెప్పిన వినే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి అన్న గారు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, జనార్దన్ రెడ్డి ఉన్నారు.

# కడప యువతకు మార్గదర్శిగా " పి 4 స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్"

**సోమవారం శంఖుస్థాపన చేయనున్న జిల్లా ఇంచార్జి మంత్రి సవిత**
**రూ.10 కోట్ల అంచనాతో నిర్మించనున్న పి4 స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్**
**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**

కడప,చీఫ్ బ్యూరో మే 18: పల్లె వెలుగు పారిశ్రామిక ప్రగతికి, యువతలో ఆవిష్కరణకు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించబడిన "స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" నిర్మాణానికి శంఖుస్థాపన జరగనుంది. ఈ కేంద్రాన్ని కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రి సవిత శంఖుస్థాపన చేయనున్నారని, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కేంద్రం యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక పాత్ర పోషించనుంది. దేశ, విదేశాల్లో స్థిరపడిన కడప జిల్లా వాసుల సహకారంతో, వారిని అనుసంధానం చేసుకుని ఈ స్టార్ట్ అప్ హబ్ ను ముందుకు తీసుకువెళ్తామన్నారు.

**ప్రాజెక్ట్ లక్ష్యాలు:** స్టార్టప్ కడప కేంద్రం ఆవిష్కరణను ప్రోత్సహించడమే కాక, ఆలోచనల నుంచి అభివృద్ధి చెందిన వ్యాపారాల వరకు అన్ని దశల్లో స్టార్టప్‌లకు మద్దతు అందించేందుకు రూపొందించబడింది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వృత్తిపరమైన వర్క్‌స్పేస్‌లు, సహకార వాతావరణం వంటి అంశాలతో యువతకు అవసరమైన అన్ని వనరులు ఈ కేంద్రం అందించనుంది.

**నిర్మాణ వివరాలు:**జి3 అంతస్తులు, 25,000 చదరపు అడుగుల విస్తీర?ం పి ఈ బి టెక్నాలజీ ఆధారంగా నిర్మాణంపార్కింగ్ మరియు ప్రవేశ వసతులు:25%--%30 కార్లకు పార్కింగ్, ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేక స్థలాలుల్యాండ్‌స్కేప్డ్ డ్రైవ్‌వే, లాబీభవన వినియోగ ప్రణాళిక గ్రౌండ్ ఫ్లోర్: డబుల్ హైట్ లాబీ, రిసెప్షన్, వేచి ఉండే ప్రదేశం, 200 సీట్ల ఆడిటోరియం, క్యాఫెటీరియామొదటి అంతస్తు: కానారేన్స్ హాల్స్, మీటింగ్ రూములు, శిక్షణ గదులురెండవ, మూడవ అంతస్తులు: ఓపెన్ వర్క్‌స్టేషన్లు, ప్రైవేట్ గ్లాస్ కేబిన్లు, ఐడియా పాడ్లు, ఇన్‌ఫార్మల్ లౌంజ్‌లు, బ్రేక్‌ఔట్ జోన్లు

**మౌలిక సదుపాయాలు:**ట్విన్ లిఫ్ట్ కోర్, ఎనర్జీ ఎఫిషియెంట్ హెచ్ వి ఎస్ సి సోలార్ రూఫ్‌కు అనుకూలత

వేగవంతమైన ఇంటర్నెట్ కనెక్టివిటీపచ్చదనం, నీడలతో కూడిన వాక్‌వేలు, సురక్షిత సైట్ అభివృద్ధి

**ప్రాజెక్ట్ మొత్తం వ్యయం:** ఈ ప్రాజెక్టును రూ. 10 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించబడింది. షిర్డీసాయి ఎక్ట్రికల్స్ రూ.4 కోట్లు విరాళం అందించారు. ఇందులో సివిల్ నిర్మాణం,



ఫినిషింగ్ పనులు, హెచ్ వి ఏసి ఎలక్ట్రికల్, ప్లంబింగ్ వ్యవస్థలు, మరియు సైట్ అభివృద్ధి వ్యయాలు ఉన్నాయి.

స్టార్టప్ కడప" కేవలం ఒక భవనం మాత్రమే కాదు %--% ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక. ఆవిష్కరణ, ఆధునికత, అభివృద్ధికి దిక్సూచిగా ఇది నిలవనుంది. కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి ప్రాజెక్ట్ అని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# చచ్చేలా కొట్టి.. మూత్రం తాగించి.. జేమ్స్ ను గాయ పరిచి

తిరుపతి జిల్లా మే 18 పల్లె వెలుగు ప్రతినిధి మనుషుల్లో మానవత్వం నశించిపోతుంది. కులం పేరుతో మతం పేరుతో... మారణ హోమం సృష్టిస్తున్నారు. చదువు లేని వారు సరే సరే,చదువుకున్న వాళ్ళు కూడా కులం, పేరుతో మతం పేరుతో జనాలను హింసిస్తున్నారు.

**ఇదే వరుసలో......** బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థిపై దాష్టీకం కులం పేరుతో దూషించొద్దని అన్నందుకు హాకీ స్టిక్లు, రాడ్లతో అమానుషంగా దాడి దళితుడిగా పుట్టడమే ఓ బీటెక్ విద్యార్థికి శాపంగా పరిణమించింది. సీనియర్ అన్న గౌరవం కూడా లేకుండా తరచూ కులం పేరుతో దూషిస్తున్న జూనియర్కు అది తగదని చెప్పడమే కలిసి దళిత విద్యార్థిపై విచక్షణా రహితంగా దాడి చేశారు. కారులో కిడ్నాప్ చేసి దారుణంగా కొట్టారు. కత్తులతో తలపై కోశారు. అరవకుండా నోట్లో డ్రాయర్ (అండర్ వేర్) కుక్కారు. హాకీ స్టిక్లు, రాడ్లతో దాడికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా మూత్రం తాగించారు. ఇంత తీవ్ర అవమానంతో న్యాయం కోసం వెళ్తే పోలీసులు తూతూ మంత్రంగా కేసు నమోదు చేసి మిన్నకుండిపోయారు. ఈ అమా నవీయ ఘటనకు సంబంధించి బాధిత విద్యార్థి విడుదల చేసిన వీడియో వైరల్గా మారింది. అం. దులోని వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని ఓ కళాశాలలో జేమ్స్ అనే విద్యార్థి బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలలోని తన జూనియర్ యశ్వంత్ నాయుడు

తరచూ కులం పేరుతో దూషిస్తూ, జేమ్స్ ను తీవ్రంగా



అవమానిస్తున్నాడు. ఇటీవల యశ్వంత్ మరోసారి తీవ్రంగా అవమానించడంతో అలా మాట్లాడటం తగదని జేమ్స్ బదులి చ్చాడు. దీంతో అతనిపై యశ్వంత్ నాయుడు కక్ష పెంచుకున్నాడు. 'మంగళవారం' మంగళం సమీపం లోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న తన బావను కలిసేం దుకు జేమ్స్ వెళ్లాడు. ఆ విషయం తెలుసుకున్న యశ్వంత్ నాయుడు.. టర్ చోటా బ్లేడ్, కిరణ్, జగ్గ, నానిలతో కారులో అక్క డికి వెళ్లాడు. జేమ్స్ ను బలవంతంగా కారులో ఎక్కిం చుకొని బూతులు తిడుతూ.. కులం పేరుతో దూషిం చాడు. ఆపై కారులో అందరూ పిడిగుద్దులు గుద్దుతూ హాకీ స్టిక్స్, రాడ్లతో ఇష్టం వచ్చినట్లు కొట్టారు. కత్తితో తలపై గాయ పరిచారు. మూత్రం పోసి తాగించారు. బాధితుడు అరవకుండా నోట్లో డ్రాయర్ కుక్కారు. లాడ్జిలో బంధించి మరోమారు దాడి జేమ్స్ను తిరుచానూరు సమీపంలోని ఓ లాడ్జిలోకి తీసుకెళ్లి చేతులు, కాళ్లు కట్టేసి ఓ గదిలో బంధిం చారు. ఒకటిన్నర రోజులపాటు చిత్రహింసలకు గురి చేశారు. హోటల్ యజమానితో పాటు అందరూ మరోమారు దాడి చేశారు. ముఖంపై మూత్రం పోశారు. కత్తితో పొడవడానికి ప్రయత్నిస్తుండగా కొంత మంది అక్కడికి రావడంతో వారంతా అక్కడ నుంచి వెళ్లిపో యారు. జేమ్స్ అపస్మారక స్థితిలో ఉండగా... అక్కడికి వచ్చిన వారు (ఎవరో తెలియదు) కట్లు విప్పి ఆస్పత్రికి తరలించారు. కొంచెం కోలుకున్న తర్వాత తిరుదానూరు పోలీస్ స్టేషన్ కి వెళ్లి జరిగిన విషయం పోలీసులకు వివరిం చాడు. మేరకు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు స్వీకరించ లేదు. వారిపై నిస్సిగ్గుగా స్పష్టం చేశారు. సాయం త్రం వరకు పోలీస్ స్టేషన్లో నే ఉంది బతిమాలినా పట్టించుకోలేదు. మరుసటి రోజు పోలీసు స్టేషన్కు వెళితే ఫిర్యాదులో కొంత మంది పేర్లు తొలగించి మరో ఫిర్యాదు ఇస్తే తీసుకుంటామని తెలిపారు. తనకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుం టానని జేమ్స్ చెప్పడంతో పోలీసు సిబ్బందే తూతూ మంత్రంగా ఫిర్యాదు రాసి బాధితుడి వద్ద సంతకం తీసుకున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తీవ్రంగా బెదిరిం చారని బాదితుడు వాపోయాడు. కాగా, జేమ్స్ కుడి కన్నుకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నిందితులకు అధికార టీడీపీ అండ ఉండటంతో కేసు తీసుకోవడానికి పోలీ సులు వెనకాడుతున్నట్లు సమాచారం. తీవ్ర గాయాలతో విద్యార్థి జేమ్స్ నేను కట్టింత ధైర్యం తమకు లేదని

# శ్రీ శ్రీ శ్రీ తిక్క లక్ష్మమ్మ అవ్వ జాతర సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నందవరం పల్లె వెలుగు మే 18 నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ తిక్క లక్ష్మమ్మ జాతర సందరరేగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించబడును గ్రామ టిడిపి



నాయకులు యూనిట్ ఇన్చార్జి డబ్బా ఈరన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే జరగాలని యూత్ కు ఎల్లవేళ అండగా ఉంటారని వారు కబడ్డీ ఆటగాళ్లకు హామీ ఇచ్చారు మన గ్రామానికి వచ్చిన వాళ్లకు అన్ని విధాలుగా సహకరించి ఈ కబడ్డీ పోటీలు ఎవరైనా విజయం సాధించవచ్చని వారు అన్నారు గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ 10,016/- రెండవ బహుమతి రూ 60,16/- మూడవ బహుమతి రూ4016/- గెలుపొందిన వారికి ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి చేతులు మీద బహుమతులు అందజేస్తారు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి యూనిట్ ఇన్చార్జి డబ్బా ఈరన్న, డీలర్ దుబ్బన్న, డీలర్ బి నరసింహులు, డీలర్ కె, మునిస్వామి, మంగలి ప్రభాకర్, బుడ్డ కాశప్ప, మాన్ దొడ్డి ఈరన్న, హనుమంతు, పురుషోత్తం, కె, రాము, ఈరన్న , లక్ష్మన్న, లాజర్ ,కబడ్డీ ఆటగాళ్లు బి, రాము, బి, మద్దిలేటి, కె , కోటేశ్వర్, నాయుడు, పాల్గొన్నారు




# వర్ఫ్ సవరణ చట్టం: ఉద్యమం మళ్లీ ప్రారంభం

న్యూ ఢిల్లీ మే 18 పల్లె వెలుగు ప్రతినిధి సిందూర్ ఆపరేషన్ నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపిన "వక్స్ సంరక్షణ" ఉద్యమం కార్యక్రమాలు మళ్లీ ప్రారంభమయ్యాయని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తెలిపింది. హైదరాబాదు, వరంగల్, నిజామాబాద్, ఔరంగాబాద్, పట్నా వంటి నగరాల్లో భారీ సభలు జరగనున్నాయి. ప్రజలో అవగాహన పెంచేందుకు పలు కార్యక్రమలు చేపటం జరుగుతుంది.




# వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ ప్రతినిధి మే 18 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని పడకండ్లకు చెందిన వీఆర్వో గుద్దేటి వెంకటరామిరెడ్డి కుమారుడి వివాహానికి ఆళ్లగడ్డ పట్టణంలోని ఏవి ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఈ సందరరేగా అక్కడికి చేరుకున్న ఆమెకు పలువురు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పడకండ్ల సుధాకర్ రెడ్డి భోజనం రమణారెడ్డి టిడిపి కార్యకర్తలు భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష తగదు

ఆళ్లగడ్డ ఆళ్లగడ్డ ప్రతినిధి మే 18 పల్లె వెలుగు ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం సాయంత్రం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందరరేగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి సంఘీభావం తెలుపుతూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ వర్ధనాచారి, డాక్టర్ గంగన్న, ఐసీటీసీ కౌన్సిలర్ దేవ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ప్రపంచ ఎయిడ్స్ స్మారక దినోత్సవ కార్యక్రమంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అవగాహన ర్యాలీ.

పల్లె వెలుగు గడివేముల నంద్యాల జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్య సిబ్బంది అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సంభోగాల వల్ల, ముఖ్యంగా ఒకరికంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల, రక్త మార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజిల వల్ల, ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుంది. ముందు ఈ వ్యాధిని ప్రాణహంతక వ్యాధిగా (%ఐమఫ్ప్త నావత్వఅషెవస ఐఅంముంవ%) గా పరిగణించే వారు. కాని శక్తివంతమైన %ూా=ా% మందులు, ఎయిడ్స్ వల్ల వచ్చే ఎళీళీగ్మతలను నయం చేసే మందులు ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ (రక్తపోటు)లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీరకాలిక, నియంత్రించటానికి (%జప్తృతీశీఅఋషె ఖఅఒ మీఋఋస్త్రముఎశ్రీవ ఐఅంముంవ%) వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి (హ్యూమన్ ఇమ్యునోడెఫిసియెన్సీ వైరస్) అను వైరస్ వలన వస్తుంది. ఎయిడ్స్ అనేది ఎక్వైర్డ్ ఇమ్యూన్ డెఫీసియన్సీ సింగ్రోం కు పొడి పేరు. శరీరంలో రోగనిరోధక శక్తి, బాహ్య కారణాల వల్ల తగ్గడం అన్నమాట. హెచ్ఐవి వైరస్ మనుషలకు మాత్రమే, కాకుండా స్త్రీ పురుషులు లేకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి సోకకుండా తగిన జాగ్రత్తలు పాటించి వివరించాలని ప్రభుత్వం సిబ్బంది తెలిపారు,కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో అన్ని వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు..




# తిరంగా యాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు

రావులపాలెంచీఫ్ బ్యూరో మే 18 పల్లె వెలుగు ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో మన సైనిక దళాలకు సంఘీభావంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించిన తిరంగా యాత్ర ర్యాలీలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి తో కలిసి పాల్గొన్నారు.జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,కె వి సత్యనారాయణ రెడ్డి,ఆకుల రామకృష?, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ పాల్గొన్న ఈ కార్యక్రమం రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద నుండి కళా వెంకట్రావు విగ్రహం వరకూ నిర్వహించిన ఈ ర్యాలీలో భారత సైనికులకు జై అంటూ నినాదాలు హోరెత్తింది.అలాగే స్థానిక మాజీ సైనికులను ఎమ్మెల్యే సత్యానందరావు దుశ్శాలువాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ




ఆళ్లగడ్డ ప్రతినిధిమే 18 పల్లె వెలుగు చాగలమర్రి గ్రామంలో ఆదివారం కట్టమీద శ్రీ దస్తగిరి స్వామి వారి ఉరుసు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి దర్గా నిర్వాహకుల పిలుపుమేరకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్య అతిథిగా పాల్గొని దస్తగిరి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉరుసు ఉత్సవాల సందరరేగా ఎద్దుల బండ లాగు పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమైత్రి కూటమి ఉచిత వైద్య శిబిరం కు భారీ స్పందన

అమరాపురం పల్లె వెలుగు మే18: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్యమైత్రి కూటమి ఆధ్వర్యంలో 300 మంది రోగులకు ఉచిత వైద్య సేవలను అందజేసినట్లు కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజ్ తెలిపారు. కరా?టక చిత్రదుర్గం నుంచి వచ్చిన డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్ 150 మంది స్త్రీ రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా కరా?టక పావగడ నుంచి వచ్చిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఓంకార్ నాయక్ 70 మంది రోగులకు వైద్య సేవలు అందజేశారు. హిందూపురం నుంచి వచ్చిన కంటి నిపుణులు డాక్టర్ సైదా 110 మంది రోగులను పరీక్షించి 35 మందిని ఆపరేషన్కు ఎంపిక చేసినట్లు కూటమి సభ్యులు తెలిపారు. కంటి ఆపరేషన్కు ఎంపికైన వారిని హిందూపురం సాయి నేత్రాలయంలో ఉచితంగా ఆపరేషన్ లు చేయనున్నట్లు వారు తెలిపారు. వచ్చిన రోగులకు కూటమి సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, అజయ్ కుమార్, సిద్దేశ్వర, రమేష్ తదితరులు తమసహాయ సహకారాలు అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



# శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వనాథ దేవస్థానంలో ఎమ్మెల్యే సందడి.

మల్కాజిగిరి పల్లె వెలుగు 18: శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వనాథ దేవస్థానంలో గాలిగోపురం నిర్మాణం పూర్తయిన సందర్భంగా రేపు గోపురం ఇనాగ్రేషన్ కి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో నేడు ఆలయ దర్శనార్థం దేవాలయానికి వచ్చారు. ఆలయంలో ఆలయ నిర్వహణతో పాటు ఇతర భక్తులని ఉత్సాహపరిచారు. ఆలయ నిర్వాహకులు శ్రీ గంగాధరి కృష? జీఎం రమేష్ కార్యదర్శి శ్రీ గంగాధరి రాజు జంగిలి శివకుమార్ బడే మనోజ్ ఆయనకు సాదర స్వాగతం పలికారు వేద పండితులు చేత హెూమంలో పూజ నిర్వహణ లో పాల్గొన్నారు. ఆలయమంతా కలియతిరిగి భక్తులనిఉత్సాహపరిచారు. ఆలయ రాజగోపురం నిర్మాణం కొరకు మాట్లాడుతూ నేను చూసిన ఆలయాలలో మన నియోజకవర్గ పరిధిలోనే ఇలాంటి ఆలయం లేదు అని తెలిపారు. ప్రధాన రోడ్డు లో నుండి చూస్తూ ఉంటే ఇది మన ఆలయం లాగా లేదు ఎక్కడో ఇతర రాష్ట్రాలలో పెద్ద ఆలయం లాగా కనిపిస్తోంది అని తెలిపారు ఆలయంలో ఈ అభివృద్ధిని చూసి నేను చాలా గర్వపడుతున్నాను అని తెలిపారు..!! భవిష్యత్తులో ఆలయం ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు ఈ విషయమై మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సన్మానించారు..! కార్యక్రమంలో. ఆలయ నిర్వహకులు ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు మరియు జీఎం రమేష్. గంగాధరి కృష? బడే రాజారాం కొత్తింటి రాజు. కొత్తింటి అశోకు వెధ్రవత్ విజయ్ కుమార్ సామల సత్యనారాయణ. మద్దెల సుధాకర్, జంగిలి శివకుమార్. లక్ష్మీపతి. సువర? లక్ష్మి, బడే మనోజ్, గంటా ప్రవీణ్, చంద్రహాస్, మల్లికార్జున్, జంగిలి మహేశ్వరి, ఆకుల మీనా, గంగాధరి స్నేహ, గంటా వాసవి, సుకన్య, సునీత, బడే మా లక్ష్మి, పెద్ద సంఖ్యలో భక్తులు. వేద పండితులు కార్యక్రమంలో పాల్గొన్నారు..!!!



# వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి మే 18 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని పడకండ్లకు చెందిన వీఆర్వో గుద్దేటి వెంకటరామిరెడ్డి కుమారుడి వివాహానికి ఆళ్లగడ్డ పట్టణంలోని ఏవి ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న ఆయనకు పలువురు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గంగుల రామిరెడ్డి గూబగుండం వెంకటసుబ్బారెడ్డి న్యాయవాది,సోమశేఖర్ రెడ్డి డాబా మనోహర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డిఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లీ నిరీక్షణ..!.. విసుగు చెందిన రైతు ధాన్యం బస్తాలకు 'కంప కాపలా'

**- విసుకు చెంది ధాన్యం బస్తాలకు కంప కాపల పెట్టిన రైతు**

**- సన్నధాన్యం తల్లింపులో దయానియం పరిస్థితి**

**- ప్రభుత్వ నిర్లక్ష్యంతో నెలల తరబడి కాంటాల కోసం రైతులు ఎదురుచూపులు**



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) మే 18: మంగపేట మండలంలోని సన్నదాన్యం కొనుగోలులో మిల్లర్లు మీనమేషాలు లెక్కిస్తుండడంతో రబీ సీజన్ లో దాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయి. దీంతో కల్లాల్లోని రైతుల దాన్యం నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ఎండకు ఎండుతూ వర్షాలకు తడుస్తూ కాంటాలు పెట్టలేని దుస్థితి నెలకొంది. మండలంలో రైతు సేవా సహకార సంఘం(సొసైటీ), ఇందిరా క్రాంతి పథం(ఐకెపి), మాక్స్ సొసైటీ దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించి రైతుల దాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఏ గ్రేడుకు సన్నాలకు రూ.2320తో పాటు ప్రభుత్వం గుర్తించిన 32 రకాల్లోని సన్నదాన్యానికి క్వింటాకు 5 వందలు బోనస్ ఇస్తున్నారు. కామన్ (దొడ్డు)రకానికి రూ.2300 చెల్లిస్తుండగా కొనుగోలు కేంద్రాల్లో కేవలం కామన్ రకం దాన్యం కాంటాలు పెట్టి మిల్లులకు పంపగా సన్న దాన్యం పండించిన దాన్యం కాంటాలు కాకుండా కొనుగోలు కేంద్రాల్లోనే మగ్గుతున్నాయి. సన్నరకం దాన్యాన్ని మిల్లర్లు కొనే క్రమంలో 5 నుండి 15 శాతం కటింగ్ పెడితేనే కొంటామంటూ దాన్యం కొనుగోలు కేంద్రాలకు అల్టిమేటం ఇవ్వడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెలల తరబడి సన్నదాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉండడంతో అవి ఎండకు ఎండుతూ వానలకు తడుస్తూ కాపలాకాయలేక రైతులు అరిగోస పడుతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన దాన్యం కొట్టుకునిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం సన్నదాన్యం పండించండి ప్రభుత్వ మద్దతు ధర రూ.2320 తో పాటు రూ.500 బోనస్ ఇస్తామంటూ ఆశలు కల్పించడంతో చాలా మంది రైతులు బోనస్ కోసం సన్నదాన్యం పండించడంతో నేడు కాంటాలు పెట్టక కొనుగోలు కేంద్రాల్లో దాన్యానికి కాపలా ఉండలేక దాన్యం రాశులకు కంపలను అడ్డుపెట్టి ఎదేరుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోని సన్నదాన్యం వెంటనే కొనుగోలు చేసి రైతులకు ప్రభుత్వ గిట్టుబాటు ధరతో పాటు బోనస్ వెంటనే చెల్లించి అన్నదాతలను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# వి.ఆర్. హైస్కూల్ ఆధునీకరణ పనులను కుమార్తె షరిణితో కలిసి పరిశీలించిన మంత్రి నారాయణ



నెల్లూరు మే 18 పల్లె వెలుగు ప్రతినిధి – హైస్కూల్, ఇండోర్ ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాట్లపై పొంగూరు షరిణి పలు సూచనలు ఇచ్చారు. ప్లే గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణంలో మార్పులు చేయాలని మంత్రి నారాయణ గారు ఆదేశించారు. మంత్రి నారాయణ గారు మాట్లాడుతూ విఆర్సీకి పూర్వ వైభవం తీసుకొస్తానని ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాను అని చెప్పారు. మంత్రి లోకేష్ ఆమోదంతో రూ.15 కోట్లతో ఆధునీకరణ పనులు ప్రారంభించామని తెలిపారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని స్కూల్ రూపకల్పన చేశామన్నారు.

# తాడువాయిలో ఘోర రోడ్డు ప్రమాదం



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు) మే 18 : ములుగు జిల్లా లోని తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను సందర్శించుకుని తిరిగి వస్తున్న క్రమంలో తాడ్వాయి మండల కేంద్రంలో సెల్ాడిపో వద్ద రోడ్డు పక్కనే ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఏటూరు నాగారం నుంచి వస్తున్న ఇసుక లారీ వెనకనుంచి ఢీ కొట్టడంతో ట్రాక్టర్ 30 మీటర్ల దూరంలో ఎగిరి పడడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు అందులో 15 మందికి తీవ్ర గాయాలు కావడంతో శత గాత్రులను ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం వరంగల్ కు తరలించడం జరిగింది క్షతగాత్రులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావ్ పేటకు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు తాడువాయి పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరి కలను నిజం చెయ్యడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి. జగన్న పేట గ్రామములో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు మే 18: పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క అన్నారు ములుగు మండలం జగ్గన్న పేట గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. రేవంత్ రెడ్డి గారు ప్రజల పక్షపాతి అని తెలియజేశారు.గత ప్రభుత్వ పాలనాల కాకుండా మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లుని ఇస్తుందని తెలియజేశారు. అయితే మండలాలలో గ్రామాలలో ఎలాంటి మోసం లేకుండా ప్రత్యేక అధికారులతో సర్వేచేయిస్తూ అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబడుతుందని తెలియజేశారు.ఇందిరమ్మ ఇండ్లు దానికి సంబంధించి సర్వే చేస్తున్న ప్రత్యేక అధికారులతో కలిసి చర్చించడం జరిగింది. మోసాలు కుట్రలు లేకుండా అర్హులైన వారికి ఇందిరమైన్లు అందించాలన ముఖ్యమంత్రివర్యులు. రేవంత్ రెడ్డి కి ముఖ్య ఉద్దేశం.కావున అధికారులు జాగ్రత్తగా పరిశీలించి అర్హులైన వారి పట్టికను తయారు చేయగలరని తెలియజేశారు.పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగుతుందని ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పాత బస్తీ మీర్ చౌక్ లో గుల్జార్ భవనంలో భారీ అగ్నిప్రమాదం

**పలువురు అమాయకులు చిన్నపిల్లలు మరణించడం తీవ్ర దిబ్బంతిని కలిగించింది**



హైదరాబాద్ చార్మినార్ న్యూస్ టుడే( పల్లె వెలుగు మే 18: హైదరాబాద్ చార్మినార్ పరిధిలో ఆదివారం ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తొలుత ఎనిమిది మంది దుర్మరణం చెందినట్లు తెలియగా, తాజా సమాచారం ప్రకారం చనిపోయినవారి సంఖ్య పదహారుకు పెరిగింది. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. చార్మినార్ పరిధిలోని గుల్జార్ హౌజ్ లో ఈ ఘోర ప్రమాదం జరిగింది. ప్రాణాలు కోల్పోయినవారిలో ఇద్దరు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు. మంటలు చెలరేగి పొగ కమ్ముకోవడంతో దాదాపు 16 మంది స్పృహ కోల్పోయారు. ఈ దురెటనలో అభిషేక్ మోదీ, రాజేంద్రకుమార్, మున్నీబాయి, సుమిత్ర, ఆరుషి జైన్, శీతల్ జైన్, ఇరాజ్, అర్షాదీ గుప్తా, హర్షాలీ గుప్తా, రజనీ అగర్వాల్, అన్య మోదీ, పంకజ్ మోదీ, వర్ష మోదీ, ఇద్దక్కి మోదీ, రిషబ్, ప్రథమ్ అగర్వాల్, ప్రామీ్ష అగర్వాల్ అనే వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఘటనలో తీవ్రంగా గాయపడినవారిని ఉస్మానియా, యశోద, డీఆర్డీవో, అపోలో తదితర ఆసుపత్రులకు తరలించారు. ఘటనా స్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. భవనంలో గల మరికొందరిని రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా సంఘటన గురించి సీఎం రేవంత్ రెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రమాద స్థలాన్ని సందర్శించారు.

# గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాదం: బాధిత కుటుంబాలకు పరిహారం



**మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాను ప్రకటించిన డిప్యూటీ సీఎం మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజా నరసింహతో కలిసి మార్చురీ వద్ద మృతుల కుటుంబాలను పరామర్శించి . వారి కుటుంబాలకు మనోధైర్యం చెప్పారు**

హైదరాబాద్ న్యూస్ టుడే( పల్లె వెలుగు మే 18 హైదరాబాద్? పాతబస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లా మధిర నుంచి హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి చేరుకొని అగ్నిప్రమాదంపై మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజా నరసింహతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. మార్చురీ వద్ద మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. వారి కుటుంబాలకు మనోధైర్యం భగవంతుడు కల్పించాలని ప్రార్థించారు. ప్రమాద సంఘటన సంబంధించిన వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, జిహెచ్ఎంసి కమిషనర్ కర?న్, అగ్నిమాపక శాఖ డీజీ వై నాగిరెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ గేటు వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో ఈరోజు ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్తు మంత్రిమండలి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందని తెలిపారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగంగా స్పందించి మంత్రులు, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టడంతో పాటు బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని మినీటు మినిట్ పర్యవేక్షణ చేశారని చెప్పారు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సంఘటన జరిగిన విషయం తెలిసిన వెంటనే అక్కడికి చేరుకొని పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉస్మానియా ఆసుపత్రికి చేరుకొని వైద్య బృందంతో సమీక్షించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూశారని చెప్పారు. ఈరోజు మధిర నియోజకవర్గం పర్యటనలో ఉండగా తనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేసి తక్షణమే ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని సమీక్షించాలని సూచించడంతో హుటాహుటిన మధిర నుంచి ఉస్మానియా ఆసుపత్రికి చేరుకోవడం జరిగిందని వివరించారు. అప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్ జిహెచ్ఎంసి పోలీస్ రెవిన్యూ హెల్త్ అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకొని పర్యవేక్షించడంతో పాటు బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మాట్లాడి పరామర్శించినట్లు చెప్పారు. ప్రాథమిక విచారణలో ఈ అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని అధికారులు చెప్పారు. ఉదయం 6 గంటల 16 నిమిషాలకు అగ్ని ప్రమాదం జరిగిన పరిసర ప్రాంతం నుంచి అగ్నిమాపక శాఖకు ఫోన్ రావడంతో ఉదయం 6 గంటల 17నిమిషాలకు మొగల్ పురా నుంచి ఫైర్ ఇంజన్ బయలుదేరి ఉదయం 6గంటల 20 నిమిషాలకు సంఘటన స్థలానికి చేరుకొని ఆపరేషన్ ప్రారంభించినట్లు వెల్లడించారు. తంలో జరిగిన ఇలాంటి అగ్ని ప్రమాదాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని పునరావృతం కాకుండా తీసుకోవలసిన అన్ని చర్యలపై రాష్ట్ర క్యాబినెట్లో రెండు మూడుసార్లు సమీక్షించినట్లు చెప్పారు. గుల్జర్ హౌస్ సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని చెబుతూ మంటలు ఆర్పే క్రమంలో ఫైర్ ఫైటర్ ఒకరు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి వివరించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com